
షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక



వంటవారు కావలెను

ప్రకాశం జిల్లా పొదిలి పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న టిఫిన్ మరియు మినిమీల్స్ హోటల్ నందు పని చేసేందుకు అనుభవం కల్గిన వంట వారు కావలెను. కుటుంబంతో వచ్చి పని చేయవలెను. వసతి, భోజనం ఉచితం.

Contact : 9966665060

సంపుటి : 1 సంచిక : 293 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శనివారం 7 సెప్టెంబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 293 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Saturday 7 September 2024 PAGES : 8 PRICE : 5/-



పాఠకులకు, శ్రేయోభిలాషులకు ప్రకటనకర్తలకు వినాయక చవితి శుభాకాంక్షలు

**సెలవు**

నేడు వినాయక చవితి సందర్భంగా కార్యాలయానికి సెలవు కావున ఆదివారం పత్రిక వెలువడదు. పునార్దర్శనం సోమవారం


# యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు

బుడమేరు మూడో గండిని ఈ రాత్రికే పూడ్చేందుకు సర్వశక్తులు ఒడ్డుతున్నాం: సీఎం చంద్రబాబు

విజయవాడలో సీఎం చంద్రబాబు ప్రెస్ మీట్

బుడమేరు గండ్లు పూడ్చడమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టీకరణ

ఏరియల్ సర్వేలో కృష్ణా నది సముద్రంలో కలిసే ప్రాంతం వరకు చూశానని వెల్లడి



**విజయవాడ**

ఏపీ సీఎం చంద్రబాబు విజయవాడలో మీడియాతో మాట్లాడారు. వరద ప్రాంతాల్లో ఇవాళ ఏరియల్ సర్వే చేశానని, బుడమేరుకు గండ్లు పడిన ప్రాంతాన్ని పరిశీలించానని చంద్రబాబు వెల్లడించారు. బుడమేరుకు గండ్లు పడిన ప్రాంతాలను, ముంపు ప్రాంతాలను పరిశీలించానని, కృష్ణా నది సముద్రంలో కలిసే ప్రాంతం వరకు చూశానని తెలిపారు. ముందు బుడమేరుకు పడిన గండ్లు పూడ్చడమే తమ ముందున్న ప్రధాన లక్ష్యమని వెల్లడించారు. ఇప్పటిదాకా రెండు గండ్లు పూడ్చామని, మూడో గండి పూడ్చాల్సి ఉందని తెలిపారు. బుడమేరు మూడో గండి పూడ్చేందుకు సైన్యం కూడా వచ్చిందని చంద్రబాబు పేర్కొన్నారు. మూడో గండి ఎలాగైనా సరే ఈ రాత్రికే పూడ్చాలని సర్వశక్తులు ఒడ్డి పనిచేస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం పైనుంచి ప్రవాహం ఏమీ రావడంలేదని తెలిపారు. విజయవాడ ముంపునకు గురికాగానే, యుద్ధ ప్రాతిపదికన - మిగతా3లో

## తెలుగు రాష్ట్రాలకు కేంద్రం రూ.3,300 కోట్లు సాయం అన్నది పుకారు మాత్రమే

ఏపీ, తెలంగాణలకు వరద సాయం ప్రకటించినట్టు వార్తలు

కేంద్రం సాయంపై తమకేమీ సమాచారం లేదన్న చంద్రబాబు

తాము ఇంకా కేంద్రానికి నివేదికే పంపలేదని స్పష్టీకరణ

## అధికారుల తప్పు మీద తప్పు...

# ఇంకా ఎన్నాళ్లు

- సహజంగా ఏ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాతైనా బదిలీలు చేస్తుంది
- ఆ సమయంలో కొందరికి పోస్టింగ్‌లు ఇవ్వకుండా వెయిటింగ్‌లో పెడుతుంది
- ఐతే చంద్రబాబు నాలుగోసారి సీఎం అయ్యాక గతంలో ఎప్పుడూ లేనట్లు ఓ 16 మంది ఐపీఎస్‌లకు వెరైటీ శిక్ష వేశారు

**విజయవాడ**

తప్పు మీద తప్పు మళ్లీ మళ్లీ అదే తప్పు? ప్రభుత్వాన్ని మెప్పించలేకపోతున్నారా? గత ప్రభుత్వ పెద్దలతో సంబంధాలు ఉన్నాయని మరక చెరుపుకోలేకపోతున్నారా? వీఆర్‌లో పెట్టిన కొందరు పోలీసు అధికారులపై మళ్లీ మళ్లీ ప్రభుత్వానికి ఫిర్యాదులు వెలుతుండటం చర్చనీయాంశంగా మారింది. చంద్రబాబు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పోలీసు ఉన్నతాధికారుల బదిలీల్లో కొందరు ఐపీఎస్‌లకు పోస్టింగ్‌లు ఇవ్వకుండా వెయిటింగ్‌లో పెట్టింది. సహజంగా ఏ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాతైనా బదిలీలు చేస్తుంది. ఆ సమయంలో కొందరికి పోస్టింగ్‌లు ఇవ్వకుండా వెయిటింగ్‌లో పెడుతుంది. ఐతే చంద్రబాబు నాలుగోసారి సీఎం అయ్యాక గతంలో ఎప్పుడూ లేనట్లు ఓ 16 మంది ఐపీఎస్‌లకు వెరైటీ శిక్ష వేశారు.వీరంతా వెయిటింగ్‌లో ఉన్నప్పటికీ ప్రతిరోజూ డీజీపీ ఆఫీసుకు వచ్చి కూర్చోవాలని మెమో జారీ చేశారు. ఇలా మెమో అందుకున్న వారిలో కొందరు డీజీపీ ఆఫీసుకు వస్తుండగా, మరికొందరు ఏం జరుగుతుందో.. జరగనీ అన్నట్లు ఆఫీసుకు రావడం లేదని చెబుతున్నారు. ఐతే తాజాగా విజయవాడ వరదల్లో సహాయక చర్యల నిమిత్తం ఈ 16 మందిలో - మిగతా3లో

## వారు చేసిన పాపాన్ని పక్కవారికి అంటకడుతున్నారు



- ప్రతి సందర్భాన్ని రాజకీయం చేయడం వైసీపీ నేతలకు తగదన్న పురందేశ్వరి
- గత వైసీపీ ప్రభుత్వం బుడమేరు పనులను నిర్లక్ష్యం చేసిందని విమర్శ
- వరద నష్టాన్ని కేంద్రం అంచనా వేసి సాయం అందిస్తుందని వ్యాఖ్య



## ఆర్టికల్ 370 ముగిసిన ఘట్టం

- దానిని పునరుద్ధరించే ప్రసక్తి లేదు
- జమ్ముకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల కోసం మేనిఫెస్టోను విడుదల చేసిన బీజేపీ
- ఉగ్రవాదం, వేర్పాటువాదాన్ని తుడిచిపెట్టడమే లక్ష్యమన్న అమిత్ షా
- జమ్మూ కశ్మీర్ కు బీజేపీ ఎప్పుడూ ప్రాధాన్యత ఇస్తోందన్న బీజేపీ



## వైసీపీకి కొత్త రూపు

- వివిధ విభాగాలకు కొత్త అధ్యక్షుల నియామకం
- వైసీపీ అనుబంధ విభాగాలకు అధ్యక్షులను ప్రకటించిన జగన్
- ఇటీవల ఎన్నికల్లో వైసీపీకి దారుణ ఫలితాలు
- పార్టీకి కొత్త రూపు కల్పిస్తున్న జగన్

# ప్రజలు అన్నీ చూస్తూనే ఉన్నారు

- వైసీపీ నేతల అరెస్టులపై పేర్ని నాని స్పందన
- గత ప్రభుత్వ హయాంలో టీడీపీ కార్యాలయంపై దాడి
- నందిగం సురేశ్, శ్రీనివాసరెడ్డిల అరెస్ట్
- జైల్లో తమ సహచర నేతలను కలిసిన పేర్ని నాని బృందం
- ఐదేళ్ల తర్వాత కూటమి మాడు పగులగొడతారని వ్యాఖ్యలు



**విజయవాడ**

మంగళగిరిలోని టీడీపీ ప్రధాన కార్యాలయంపై దాడి కేసులో పోలీసులు వైసీపీ నేతలు నందిగం సురేశ్ తదితరులను అరెస్ట్ చేయడం తెలిసిందే. వైసీపీ నేతల అరెస్ట్ లపై మాజీ మంత్రి పేర్ని నాని స్పందించారు. మాజీ ఎంపీ నందిగం సురేశ్, విజయవాడ డిప్యూటీ మేయర్ భర్త శ్రీనివాసరెడ్డిలను అక్రమ కేసులో అరెస్ట్ చేశారని పేర్ని నాని ఆరోపించారు. వారిని ఇవాళ విజయవాడ జైల్లో పరామర్శించామని వెల్లడించారు. వైసీపీలో రాజకీయంగా చురుగ్గా, ఉత్సాహంగా వ్యవహరిస్తున్న నేతలను కూటమి ప్రభుత్వం టార్గెట్ చేస్తోందని అన్నారు. వైసీపీలో క్రియాశీలకంగా ఉన్న ప్రతి నాయకుడిని ఏదో ఒక తప్పుడు కేసు బనాయించి జైల్లో పెడుతోందని మండిపడ్డారు. తద్వారా వైసీపీ నేతలను మానసికంగా కుంగదీసి, వారిని అనుసరించే కార్యకర్తల మనోస్థైర్యాన్ని దెబ్బతీయడమే కూటమి ప్రణాళిక అని పేర్ని నాని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందని అన్నారు. "టీడీపీ ఆఫీసుపై దాడి చేశారంట. టీడీపీ ఆఫీసులో బాత్రూంల వద్ద కూడా సీసీటీవీ కెమెరాలు ఉన్నాయంటున్నారు. పోలీసుల వద్ద ఫుటేజి ఉందని చెబుతున్నారు. - మిగతా3లో



## దేశ శాంతికి ఎట్టి పరిస్థితుల్లోనూ భంగం కలగకూడదు

- భారతదేశ సందేశం 'వసుధైక కుటుంబం'
- భారతదేశం ఎప్పుడూ శాంతినే కోరుకుంటుంది
- ఇవాల్టి భౌగోళిక రాజకీయ పరిస్థితుల రీత్యా దేశంలోనూ, ప్రపంచంలోనూ శాంతిని నెలకొల్పేందుకు భారతదేశం ఎల్లప్పుడూ యుద్ధానికి సన్నద్ధంగా ఉండాల్సిన అవసరం ఉంది
- కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

# తెలుగు రాష్ట్రాలకు కేంద్రం రూ.3,300 కోట్లు సాయం అన్నది పుకారు మాత్రమే

కేంద్ర ప్రభుత్వం తెలుగు రాష్ట్రాలకు రూ.3,300 కోట్ల వరద సాయం ప్రకటించినట్టు వార్తలు వస్తున్న నేపథ్యంలో, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కేంద్రం సాయంపై తమకు ఇంకా సమాచారమేమీ రాలేదని వెల్లడించారు. ఏపీ, తెలంగాణకు రూ.3,300 కోట్ల వరద సాయం ప్రకటించారన్నది పుకారు మాత్రమేనని స్పష్టం చేశారు. కేంద్రానికి తాము ఇంకా వర్షాలు, వరదలు, పంట నష్టాలపై ప్రాథమిక నివేదికనే పంపలేదని తెలిపారు. నష్టం తాలూకు అంచనాలతో కూడిన ప్రాథమిక నివేదికను రేపు (సెప్టెంబరు 7) ఉదయం పంపిస్తామని చంద్రబాబు వెల్లడించారు. గతంలో ఎన్నడూ లేనంతగా 11.90 లక్షల క్యూసెక్కుల వరద వచ్చిందని... 28 మంది చనిపోయారని వివరించారు. సాయం చేయాలని కేంద్రాన్ని కోరుతున్నామని



చెప్పారు. సీఎస్సార్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) కింద సాయం చేయాలని అందరినీ కోరుతున్నామని చెప్పారు. అనేకమంది వచ్చి బాధితులకు సాయం చేస్తున్నారని, ఇలాంటి కష్ట సమయంలో అందరూ ముందుకు వచ్చి వరద బాధితులను ఆదుకోవాలని కోరుతున్నానని చంద్రబాబు పిలుపునిచ్చారు. ఇళ్లు కోల్పోయిన వారికి ఎంత సాయం చేయగలమో ఆలోచిస్తున్నామని తెలిపారు. బాధితులకు సాయంపై కేంద్రంతోనూ, బ్యాంకర్లతోనూ సంప్రదింపులు జరుపుతున్నామని వివరించారు. బీమా పాలసీలు ఉన్నవారిని త్వరగా ఆదుకోవాలని కోరుతున్నామని చెప్పారు. ఇక, రేపు వినాయకచవితి పూజను విజయవాడ కలెక్టరేట్ లోనే జరుపుకుంటున్నట్టు చంద్రబాబు వెల్లడించారు. వినాయక పూజ చేసుకుంటూనే సహాయక చర్యలు కొనసాగిస్తామని అన్నారు.

# అధికారుల తప్పు మీద తప్పు..ఇంకా ఎన్నాళ్లు

-మొదటిపేజీ తరువాయి

కొందరికి బందోబస్తు డ్యూటీలు వేశారు. ప్రభుత్వ సూచనల ప్రకారం ఆ అధికారులు తమకు అప్పగించిన బాధ్యతల్లో చేరినా, సక్రమంగా పని చేయలేదని మళ్లీ ఆరోపణలు ఎదుర్కోవడమే ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. ప్రభుత్వ ప్రతిష్ఠ దెబ్బతీసేలా? ఉద్దేశ పూర్వకంగానే ఆ అధికారులు సహాయక చర్యలు ఆటంకం కలిగేలా వ్యవహరించారని ఫిర్యాదులు వస్తున్నాయి. దీనిపై సీఎం చంద్రబాబు కూడా సీరియస్‌గా ఉన్నారని అంటున్నారు. వరద తగ్గగానే ఈ అధికారులపై చర్యలు ఉంటాయని సీఎంవో వర్గాల సమచారం.విజయవాడ వరదల్లో బందోబస్తు నిమిత్తం వీఆర్‌లో ఉన్న చాలా మంది పోలీసులకు బాధ్యతలు అప్పగించారు. ఇందులో నలుగురు ఐపీఎస్‌లు, ఇద్దరు డీఎస్పీలపై ఎమ్మెల్యేల నుంచి మంత్రుల వరకు అంతా ఫిర్యాదు చేస్తున్నారు. ఈ ఆరుగురు అధికారులు వరద సహాయక చర్యల్లో సరిగా పనిచేయలేదని, వారి ప్రవర్తన చూస్తే ఉద్దేశపూర్వకంగానే సహాయ నిరాకరణ చేశారని అంటున్నారు. బాధితుల ఆకలి తీర్చేందుకు ఎంతో చెమటోడ్చి ఆహారాన్ని తెప్పించినా ఆరుగురు పోలీసుల వల్ల సకాలంలో అన్నం ప్యాకెట్లను బాధితులకు అందజేయలేకపోయామని కొందరు మంత్రులు సీఎం చంద్రబాబుకు లిఖిత పూర్వకంగా సమాచారమిచ్చినట్లు తెలుస్తోంది. మంత్రుల నుంచి సమాచారం తెలుసుకున్న సీఎం? ఆ అధికారులపై సీరియస్ అయినట్లు చెబుతున్నారు. పని చేయడం ఇష్టం లేకపోతే వెళ్లిపోవాలని, కావాలని ప్రభుత్వాన్ని ఇబ్బంది పెడితే కఠిన చర్యలు ఎదుర్కొవాల్సివస్తుందని సీఎం హెచ్చరించినట్లు తెలుస్తోంది.గత ప్రభుత్వంలో వివిధ ఆరోపణలు ఎదుర్కొన్న చాలా మంది పోలీసులకు పోస్టింగ్‌లు ఇవ్వకుండా ప్రభుత్వం వీఆర్‌లో పెట్టింది. సహజంగా వీఆర్‌లో ఉన్న అధికారులు మళ్లీ పోస్టింగ్ వచ్చేవరకు ఇళ్లకే పరిమితమవుతుంటారు. ఐపీఎస్‌లు డీజీపీ ఆఫీసుల్లోనూ.. డీఎస్పీ ర్యాంకు అధికారుల వరకు డీఐజీ ఆఫీసులోనూ రిపోర్టు చేస్తుండాలి.. తమ సుపీరియర్ ఆఫీసర్ చెప్పే డ్యూటీలకు అటెండ్ కావాలి. కానీ, పోస్టింగ్‌లు లేనివారికి ఏ పని ఉండకపోవడంతో ఇళ్లలోనే ఉంటారు. పిలిచినప్పుడు వస్తుంటారు. కానీ, చంద్రబాబు ప్రభుత్వం వీఆర్‌లో పెట్టిన అధికారుల్లో 16 మందిపై ప్రత్యేకంగా నిఘా వేసింది. వీరికి గత ప్రభుత్వ పెద్దలతో సంబంధాలు ఉన్నాయని, వివిధ కేసుల్లో దర్యాప్తును ప్రభావితం చేస్తున్నారనే సందేహంతో రోజూ డీజీపీ ఆఫీసుకు రావాలని మెమో జారీచేసింది. దీన్ని జీర్ణించుకోలేని కొందరు సెలవులు పెట్టేందుకు ప్రభుత్వానికి దరఖాస్తు చేసినట్లు చెబుతున్నారు.ఇక అధికారుల సెలవులపై నిర్ణయం తీసుకోవాల్సిన సమయంలోనే వరదలు రావడం, విజయవాడ అతలాకుతలమవడంతో ఆ 16 మంది లిస్టులో పేర్లు ఉన్న నలుగురికి డ్యూటీలు వేశారు. యావత్ ప్రభుత్వ యంత్రాంగం రెండు రోజుల పాటు నిద్రాహారాలు మాని వరద సహాయ చర్యల్లో పాల్గొంటే? నలుగురు పోలీసు అధికారులు మాత్రం అందుబాటులో లేకపోవడం, ఉన్న సమయంలో సరిగా స్పందించక ఇబ్బంది పెట్టారని ఆరోపణలు ఎదుర్కొంటున్నారు.

# పోయేవారు సరే.... చేరే వారు ఎవరు...

**గుంటూరు :** వైసీపీ నేతల్లో కొందరిది వింత పరిస్థితి.సొంత పార్టీలో ఆదరణ లేదు. ఇతర పార్టీలోకి వెళ్తామంటే ఆహ్వానం లేదు. ఇక్కడ ఉంటే పట్టించుకునే వారు లేరు. అందుకే ఎలాగోలా సర్దుబాటు చేసుకుంటూ ఉన్నారు.కొందరు పార్టీని వీడి స్తబ్దుగా ఉన్నారు. రాజకీయాలతో సంబంధం లేదన్నట్టు వ్యవహరిస్తున్నారు. వైసిపి ఓడిపోయిన వెంటనే విజయవాడ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసిన కేశినేని నాని గుడ్ బై చెప్పారు. రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. సినీ నటుడు అలీ పరిస్థితి కూడా అదే. ఇంకా సిద్దా రాఘవరావు,కిలారు రోశయ్య, మద్దాలి గిరి, ఆళ్ల నాని వంటి వారు పార్టీకి గుడ్ బై చెప్పారు. కానీ ఏ పార్టీలో ఇంతవరకు చేరలేదు. చివరకు రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ, బీదా మస్తాన్ రావు పార్టీ నుంచి బయటకు వెళ్లిపోయారు. రాజ్యసభ పదవులు వదులుకున్నారు. కానీ ఇంతవరకు ఏ పార్టీలో చేరలేదు. అసలు వైసీపీని వీడుతున్న వారి పరిస్థితి ఏంటి? వారికి ఇతర పార్టీల్లో ఆఫర్ ఉందా?లేకుంటే సొంత పార్టీపై నమ్మకం లేదా? అధినేత వారిని గౌరవించడం లేదా? ఇప్పుడు ఇదే హాట్ టాపిక్ అవుతోంది. దాదాపు పది మంది వరకు పార్టీకి గుడ్ బై చెప్పారు. కానీ అందులో ఒక్కరు కూడా ఇద్దర పార్టీల్లో చేరలేదు. దీంతో వైసీపీకి దూరంగా ఉండటమే మేలన్న నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది.ఇంకా వైసీపీలో చాలామంది నేతలు సైలెంట్ అయిపోయారు. ఎక్కడున్నారో వారు తెలియడం లేదు అందులో సీనియర్లు కూడా ఉన్నారు.



ఉత్తరాంధ్రకు చెందిన మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు ఇంటి నుంచి బయటకు అడుగు పెట్టడం లేదు. పార్టీ శ్రేణులను కలవడం లేదు. కేవలం తన అనుచరులను మాత్రమే కలుస్తున్నారు. అసలు ఆయన పార్టీలో ఉంటారో? ఉండరో? తెలియని పరిస్థితి. ఇప్పటికే రాజకీయ సన్యాసం చేస్తానని సంకేతాలు ఇచ్చారు. అయితే కుమారుడి రాజకీయ భవిష్యత్తుపై ఆందోళనతో ఉన్నారు. అందుకే ప్రత్యామ్నాయం ఆలోచించి.. కుమారుడికి ఒక మార్గం చూపాలని భావిస్తున్నారు.మరో మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డి వ్యవహార శైలి మరోలా ఉంది. ఆయన పార్టీ నుంచి బయటకు వెళ్లిపోతానని భయపెడుతున్నారు. జనసేనలోకి వెళ్తానని సంకేతాలు ఇస్తున్నారు. అనుచరులను టిడిపిలోకి పంపిస్తున్నారు. మిగిలినవారికి జగన్ వద్దకు పంపిస్తున్నారు. వైసీపీకి బాలినేని నాయకత్వం అవసరమని సూచించాలని చెబుతున్నారు. ఆయనకు పార్టీలోనే ఉండాలని ఉంది. కానీ జగన్ నాయకత్వం బాధ్యతలు అప్పగించడం లేదు. పార్టీ నుంచి బయటకు అడుగు పెట్టాలని ఉంది. కానీ కూటమి పార్టీల్లో ఖాళీలు లేవు. అందుకే కక్కలేక మింగలేక సతమతమవుతున్నారు.ఒకప్పుడు వైసీపీలో ఫైర్ బ్రాండ్లు ఉండేవారు. ప్రత్యర్థులు ఒక మాట అంటే పది మాటలతో విరుచుకుపడేవారు. తప్పైనా గట్టిగా వాదించేవారు. అటువంటి వారు ఇప్పుడు కనుచూపుమేరలో కూడా కనిపించడం లేదు. ఆదిలో గుడివాడ అమర్నాథ్, సీదిరి అప్పలరాజు వంటి వారు మాట్లాడేవారు. కానీ వారు కూడా తగ్గించేశారు. మాజీ మంత్రులు ఆర్కే రోజా, కొడాలి నాని, అనిల్ కుమార్ యాదవ్, జోగి రమేష్ ఎక్కడున్నారో తెలియడం లేదు. ఎంతో కొంత పార్టీకి భరోసా కల్పిస్తున్నారు పేర్ని నాని, అంబటి రాంబాబు. మిగతావారు పార్టీ తమది కాదన్నట్టు వ్యవహరిస్తున్నారు. పార్టీలో ఉంటే సైలెంట్ గా ఉంటున్నారు. ఉండలేని వారు బయటకు వెళ్తున్నారు. అలాగని వారు ఏ పార్టీల్లో చేరడం లేదు. వైసీపీకి మాత్రం దూరం జరుగుతున్నారు. ఇది వైసీపీలో ఉన్నవారికి మింగుడు పడని విషయం.

# ఎక్కడ చూసిన ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలే

**తిరుపతి :** వినాయక చవితి అనగానే వాడవాడలో సందడి నెలకొని ఉంటుంది. పండుగ ప్రారంభం నుంచి నిమజ్జనం చేసే వరకు చిన్నాపెద్ద తారతమ్యం లేకుండా ఆడుతూ పాడుతూ కులమతాలకు అతీతంగా వేడుకలు నిర్వహిస్తారు. అలాంటి వినాయక చవితి వేడుకలకు రెండు తెలుగు రాష్ట్రాలు సిద్ధమవుతున్నాయి.వినాయక చవితి అంటే పర్యావరణహితంగా నిర్వహించాలని నాయకులు సభల్లో ప్రసంగిస్తారు.. అధికారులు సమావేశాల్లో ఆదేశాలు జారీ చేస్తారు... ప్రకృతి ప్రేమికులు అవగాహన సదస్సులు నిర్వహిస్తారు. ఇదంతా కేవలం పండుగ వారం.. పది రోజుల నుంచి మాత్రమే గుర్తుకు వస్తుంది. ప్రసాదం రెండు తెలుగు రాష్ట్రాల్లో వినాయక చవితి వేడుకల్లో అత్యధికంగా ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలు విక్రయాలు జరిగినట్లు తెలుస్తోంది. ఇక మట్టి బొమ్మలు... నీటిలో సులభంగా కరిగిపోయే విగ్రహాలు మాత్రం తయారీ తక్కువ.. విక్రయాలు తక్కువగా ఉన్నాయని తయారీ, వ్యాపారస్తులు అంటున్నారు.ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని గ్రామాల నుంచి పట్టణాల వరకు ప్రతి వీధిలో వినాయక విగ్రహాలు కొలవుతీర్చి పూజలు చేస్తారు. ప్రతి చోట ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలు దర్శనమిస్తున్నాయి. పండుగకు మూడు నెలల ముందు నుంచే విగ్రహాలు తయారీ వాటికి రంగులు వేయడం చేస్తుంటారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలను ఎక్కువ మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, బీహార్ నుంచి వచ్చిన వారే తయారీ చేసి విక్రయాలు చేస్తున్నారు. ఇక మట్టి, నీటిలో కరిగిపోయే విగ్రహాలు గురించి చాలా వరకు తయారీ చేసే ప్రాంతాలు తెలియకపోవడం దానికి తోడు తయారీ చేసే వారు కరువై పోవడంతో మట్టి బొమ్మలు లేవని చెప్పొచ్చు.ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాల వల్ల పర్యావరణ కాలుష్యము ఎక్కువగా నెలకొంటుంది. విగ్రహాల తయారీలో వినియోగించే రసాయనాలు వల్ల విగ్రహాలను నీటిలో



వేయడం వల్ల రంగులు రసాయానాల కారణంగా నీటిలోని జలరాసులకు ప్రమాదం ఉంది. నీటిలో కరిగే కొంచెం పాటి రసాయనాల వల్ల ఆ నీటిని తాగే జనజీవరాశులు ప్రమాద భారీన పడతాయి. వాటి వల్ల అనారోగ్య సమస్య వస్తాయి. ఇక నీటిని పంటలకు ఉపయోగిస్తే ఆ పంటలు వృద్ధి చెందకపోవడం, ఆ నీటి ద్వారా వచ్చే ఆహారం తినడం వల్ల అనారోగ్య లక్షణాలు గురికాక తప్పదు. ముఖ్యంగా ఎంతో పవిత్రంగా భావించే వినాయక స్వామి వారిని పూజలు చేసి నీటిలో కలుపుతాము. మట్టిలో కరిగిపోయే విగ్రహాలు వల్ల దేవుడు కూడా శాంతిస్తాడని... ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలు నీటిలో కరగకుండా రోజుల తరబడి విగ్రహాలు ఉండడం వల్ల చేసిన పూజా కూడా ఫలించిందని అర్చకులు చెబుతున్నారు. కర్నాటక రాష్ట్రం, తమిళనాడు రాష్ట్రంలో అక్కడి ప్రభుత్వాలు ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలను పూర్తిగా నిషేధించాయి. పర్యావరణంతో పాటు ప్రజలకు ఇబ్బందులు కలిగించే విగ్రహానలను వాడకూడదని ప్రచారం చేయడంతోపాటు వాటి తయారీదారులకు హెచ్చరికలు జారీ చేశారు. ఇలా నిబంధనలు విరుద్ధంగా వ్యవహరిస్తే చట్టపరమైన చర్యలు తీసుకున్నారు. ప్రస్తుతం ఆయా రాష్ట్రాల్లోని చాల ప్రాంతాల్లో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలు నిషేధించారు. తిరుపతి సమీపంలోని బొమ్మల క్వార్టర్స్ లో తయారు చేసే సుమారు 3 లక్షల విగ్రహాలు తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలకు ఎగుమతి చేస్తున్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలు ఎక్కువగా విక్రయాలు జరిగాయి. అయితే కూటమి ప్రభుత్వం అయిన పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలను నిషేధించాలని పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు. ఈ ఏడాది సమయం ముగిసిపోయింది.. వచ్చే ఏడాది ముందే ఇతర రాష్ట్రాల లాగా మనం రెండు తెలుగు రాష్ట్రాల్లో కూడా ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాల తయారీదారులకు ముందస్తుగా చెప్పి. మట్టి, నీటిలో కరిగిపోయే విగ్రహాలను తయారు చేయాలని నిమజ్జన కమిటీ సభ్యులు, పర్యావరణ ప్రేమికులు విన్నవిస్తున్నారు.

## ప్రజలు అన్నీ చూస్తూనే ఉన్నారు

-మొదటిపేజీ తరువాయి

కానీ, ఆ వీడియోల్లో నందిగం సురేశ్ కానీ, శ్రీనివాసరెడ్డి కానీ ఎవరూ లేరు. కనీసం వారు టీడీపీ ఆఫీసు దరిదాపుల్లోకి కూడా వెళ్లలేదు. ఎన్నికల్లో ఓటమి తర్వాత కూడా కృష్ణా, గుంటూరు ప్రాంతాల్లో వైసీపీలో క్రియాశీలకంగా ఉన్న వారిని గుర్తించి తప్పుడు కేసులు బనాయిస్తున్నారు. సీసీటీవీ ఫుటేజిలో లేకపోయినా టీడీపీ కార్యకర్తలు చెప్పే దొంగ సాక్ష్యాలతో మా వాళ్లను అరెస్ట్ చేస్తున్నారు. ఇప్పటివరకు ఆ విధంగా అరెస్ట్ చేసిన వారి స్కోరు 171కి చేరింది. ఇలాంటి అరెస్టులతో వైసీపీని కుంగదీయాలనుకోవడం వీళ్ల అపోహ మాత్రమే. వీళ్ల ఆశలు అడియాసలవడం తప్పితే, మరేమీ జరగదు. గుంటూరు, కృష్ణా జిల్లాలే కాదు... మరే జిల్లాలో అయినా అక్రమ అరెస్టులతో జైళ్లన్నీ నింపినా, వైసీపీ సభ్యత్వం ఉన్నవాళ్లందరినీ లోపలేసినా కూడా... జగన్ నాయకత్వంలో వైసీపీ రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తుంది. జైల్లో ఎన్నాళ్లు ఉంచుకుంటారు?... బెయిల్ లభిస్తే బయటికి వస్తారు కదా! లేకపోతే పాత కేసులన్నీ తవ్వి, బెయిల్ వచ్చినా మళ్లీ తీసుకెళ్లి లోపల పెడతారు... ఆ విధంగా అయినా ఎన్నాళ్లు లోపల పెడతారు? ఐదేళ్లూ జైల్లో ఉంచలేరు కదా! ప్రజలు ఇవన్నీ చూస్తూనే ఉన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా, ఇలా వైసీపీని నిర్వీర్యం చేయాలని చూస్తే ఐదేళ్ల తర్వాత ప్రజలు మీ మాడు పగులగొట్టడం ఖాయం" అంటూ పేర్ని నాని వ్యాఖ్యానించారు.

## వైసీపీకి కొత్త రూపు

ఇటీవల అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో ఘోరమైన ఫలితాలు చవిచూసిన వైసీపీకి కొత్త రూపు కల్పించేందుకు ఆ పార్టీ అధ్యక్షుడు జగన్ సంకల్పించారు. వైసీపీ అనుబంధ విభాగాలకు నూతన అధ్యక్షులను ప్రకటించారు. పలు జిల్లాల్లోనూ పార్టీకి కొత్త అధ్యక్షులను నియమించారు. వాళ విడుదల చేసిన ఓ ప్రకటనలో... వైసీపీ రాష్ట్ర ఆర్టీఐ విభాగం అధ్యక్షురాలిగా ఎమ్మెల్సీ కల్పలత రెడ్డిని నియమించారు. వైసీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం అధ్యక్షుడిగా కుప్పం ప్రసాద్, రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ విభాగం అధ్యక్షుడిగా బొల్లవరపు జాన్ వెస్లీని నియమించారు. ఈ మేరకు జగన్ ఆదేశించారు. ఇక, వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా (న్యాయ వ్యవహారాలు) పొన్నవోలు సుధాకర్ రెడ్డిని నియమించారు. ఆళ్ల మోహన్ సాయిదత్ ను పార్టీ నిర్మాణంలో జగన్ కు సలహాదారుగా నియమించారు. వీరిద్దరి నియామకాలను నిన్న ప్రకటించారు. అటు, కృష్ణా జిల్లా పెనమలూరు నియోజకవర్గానికి చెందిన వేణుగోపాల్ కృష్ణమూర్తి (చిట్టిబాబు)ని వైసీపీ రాష్ట్ర కార్యదర్శిగా నియమించారు. కర్నూలు జిల్లా వైసీపీ అధ్యక్షుడిగా ఎస్వీ మోహన్ రెడ్డి, నంద్యాల జిల్లా వైసీపీ అధ్యక్షుడిగా కాటసాని రాంభూపాల్ రెడ్డిని నియమించారు. ఇవే కాకుండా, వివిధ కులాల వైసీపీ విభాగాలకు కూడా అధ్యక్షులను నియమించారు.

## యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు

-మొదటిపేజీ తరువాయి

వరద సహాయక చర్యలు చేపట్టామని, 149 పట్టణ, 30 గ్రామీణ సచివాలయాల నుంచి పనులు చేపట్టామని వివరించారు. వరద ప్రాంతాల్లో 72 శాతం పారిశుద్ధ్య పనులు పూర్తి చేశామని స్పష్టం చేశారు. వరద ముంపు ప్రాంతాల్లో నీరు తగ్గుతోందని, వరద ముంపు ప్రాంతాల్లో వైద్య శిబిరాలు కొనసాగుతున్నాయని చంద్రబాబు చెప్పారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో 3.12 లక్షల ఆహార ప్యాకెట్లు, 11.5 లక్షల వాటర్ బాటిళ్లు పంపిణీ చేశామని వివరించారు. పాలు, బిస్కెట్లు, కొవ్వొత్తులు, అవసరమైన ఇతర వస్తువులు పంపిణీ చేశామని వెల్లడించారు. వరద ప్రాంతాల్లో 7,100 మంది పారిశుద్ధ్య సిబ్బంది పనిచేస్తున్నారని చంద్రబాబు తెలిపారు. నీరు నిల్వ ఉన్న చోట్ల తప్ప, మిగతా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా పునరుద్ధరించామని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మొత్తం విద్యుత్ సరఫరా పునరుద్ధరించామని చెప్పారు. వరద ప్రాంతాల్లో 1,300 రేషన్ వాహనాలు తిరుగుతున్నాయని, వరద ప్రభావిత ప్రాంతాల్లో ఉచిత బస్సులు ఏర్పాటు చేశామని చంద్రబాబు వివరించారు. ప్రస్తుతం ఎలక్ట్రీషియన్లు, ప్లంబర్లు, మెకానిక్కులు, ఇతర టెక్నీషియన్ల అవసరం నెలకొందని పేర్కొన్నారు. వరద ప్రాంతాల్లో సేవలు మెరుగ్గా అందించే ఏజెన్సీలకు రేటింగ్ ఇస్తామని అన్నారు.

**ఫైరింజన్లతో రోడ్లు, కాలనీలు, ఇళ్ల క్లీనింగ్ ను వేగవంతం చేయండి: చంద్రబాబు**

విజయవాడ వరద సహాయక చర్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. వరద ప్రాంతాల్లో జరగుతున్న పారిశుద్ధ్య పనులపై వివరాలను ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. ఫైరింజన్లతో వరద ప్రాంతాల్లోని రోడ్లు, కాలనీలు, ఇళ్ల క్లీనింగ్ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని చంద్రబాబు అధికారులకు సూచించారు. వాహనాలు, ఇళ్లలోని ఎలక్ట్రానిక్ వస్తువులు దెబ్బతిన్న నేపథ్యంలో... ఇతర ప్రాంతాల నుంచి కూడా టెక్నీషియన్లను పిలిపించాలని చెప్పారు. బుడమేరు మూడో గండి పూడ్చివేత పనులను వేగంగా పూర్తి చేయాలని చంద్రబాబు ఆదేశించారు. విద్యుత్ సరఫరా, టెలిఫోన్ సిగ్నల్స్ పునరుద్ధరణ, ట్యాంకర్ల ద్వారా తాగునీటి సరఫరా తదితర వివరాలను తెలుసుకున్నారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో మంత్రులు కూడా పాల్గొన్నారు.

## వారు చేసిన పాపాన్ని పక్కవారికి అంటకడుతున్నారు

ప్రతి సందర్భాన్ని రాజకీయం చేయడం తగదని వైసీపీ నేతలకు ఏపీ బీజేపీ చీఫ్ పురందేశ్వరి హితవు పలికారు. ప్రజల ప్రాణాలు పోతున్న సమయంలో కూడా రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. గత వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే బుడమేరుకు గండి పడిందని చెప్పారు. గతంలో టీడీపీ ప్రభుత్వం రూ. 400 కోట్లతో బుడమేరు పటిష్టతకు పనులు చేపట్టిందని తెలిపారు. 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం పనులు పూర్తి చేయకుండా నిర్లక్ష్యం చేసిందని పురందేశ్వరి విమర్శించారు. బుడమేరు పనులను వైసీపీ ప్రభుత్వం పూర్తి చేసి ఉంటే ఇంత విపత్తు సంభవించేది కాదని అన్నారు. వారు చేసిన పాపాన్ని పక్కవారికి అంటకడుతున్నారని దుయ్యబట్టారు. భారీ వర్షాల కారణంగా ఎంత నష్టం వాటిల్లిందో కేంద్ర ప్రభుత్వం అంచనా వేసి సాయం అందిస్తుందని చెప్పారు.

## కొంప కొల్లేరేనా...

**ఏలూరు :** ఐదు రోజులుగా వరద ముంపులో ఉన్న విజయవాడ నగరం ఇప్పుడిప్పుడే కోలుకుంటోంది. నగరాన్ని ముంచెత్తిన వరద ప్రవాహం క్రమంగా శాంతిస్తోంది. అయితే అదే బుడమేరు వరద నీరు వేగంగా కొల్లేరును ముంచెత్తబోతోంది. 30,31 తేదీల్లో కురిసిన వర్షాలతో బుడమేరు పొంగి ప్రవహిస్తోంది. బుడమేరు చరిత్రలో ఎరుగని వరద ప్రవాహం విజయవాడను ముంచెత్తింది.అదే సమయంలో బుడమేరు ప్రవాహం సజావుగా ఉప్పుటేరు మీదుగా సముద్రంలోకి వెళ్లే అవకాశం లేకపోవడంతో ఉమ్మడి కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాలు ఇప్పుడు ప్రమాదం ముంగిట నిలిచాయి. 2005కు మించి కొల్లేరు ముంపునకు గురయ్యే అవకాశాలు ఉన్నాయి.రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం మొత్తం బుడమేరు వరద సహాయ చర్యల్లో నిమగ్నమై ఉన్న సమయంలో బుడమేరు చప్పుడు లేకుండా కృష్ణా, ఏలూరు జిల్లాలను ముంచెత్తుతోంది. 2005 నాటి విపత్తును మించి బుడమేరు ఉగ్రరూపాన్ని ప్రదర్శించడంతో ఇప్పుడు నిజంగానే కొంప కొల్లేరయ్యేలా ఉంది. కొల్లేటి లంకల్లో ఉన్న వేలాది మంది ప్రజలు ఇప్పుడు పర్యావరణ విధ్వంసానికి బలవుతున్నారు. దాదాపు 44 లంక గ్రామాలను మొదట వరద ముంచెత్తుతుంది. రెండు జిల్లాల్లోని 14 కాల్వలు డ్రెయిన్ల నుంచి కొల్లేరుకు ఉధృతంగా వరద నీరు కొల్లేటిని ముంచెత్తుతోంది.ప్రపంచంలోనే అతి పెద్ద మంచి నీటి సరస్సును కబళించిన మనుషుల స్వార్థానికి మరోసారి మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోంది. 5వ కాంటూరు వరకు కొల్లేటిని కాపాడాలన్నా సంకల్పానికి అడ్డు తగిలిన ఆంధ్రా రాజకీయం.. దాని ఫలితాన్ని 20ఏళ్లలో రెండోసారి అనుభవించనుంది. ప్రపంచంలోనే అతిపెద్ద మంచినీటి సరస్సుల్లో ఒకటైన కొల్లేరును కబళించి చేపలు చెరువులుగా మార్చేసిన బడాబాబులు, రాజకీయ నాయకులస్వార్థానికి ఇప్పుడు లక్షలాది మంది ప్రజలు మూల్యం చెల్లిస్తున్నారు.కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాల నుంచి వరద నీటి ప్రవాహంతో సహజసిద్ధంగా ఏర్పడిన కొల్లేరు ఎన్నో పక్షి జాతులకు, మత్స్య సంపదగా ఆశ్రయంగా ఉండేది. కొల్లేటి సహజత్వానికి వాటిల్లుతున్న ముప్పును గ్రహించి పాతికేళ్ల క్రితమే దానిని అభయారణ్యంగా అంతర్జాతీయ ఒప్పందాలతో గుర్తించారు.అయితే కొల్లేటి సహజ సంపదను దోచుకునే యావలో చెరువులు తవ్వేసి, సహజ విస్తీర్ణానికి అడ్డంకులు సృష్టించి కొల్లేరును ఎడాపెడా ఆక్రమించిన ఫలితాన్ని ప్రస్తుతం విజయవాడ అనుభవిస్తోంది. బుడమేరు జన్మస్థలం నుంచి 170కి.మీ దూరంలో ఉండే కొల్లేరులోకి వరద నీరు ప్రవహించే మార్గాలను మూసేసి చేపలు, రొయ్యల చెరువులు తవ్వేయడంతో నీటి ప్రవాహానికి అటంకాలు ఏర్పడ్డాయి.2005లో కూడా సరిగ్గా ఇదే జరిగింది. అప్పట్లో వారం రోజుల పాటు విజయవాడ నగరం ముంపులో ఉండిపోయింది.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం



# చిన్నకండ్లేరు చెరువు కట్టకు ముప్పు

## కట్ట నుంచి లీకై పారుతున్న నీరు

చెరువు కింద దాదాపు 1800 నుంచి 1900 ఎకరాల పొలాలు

ఆందోళన చెందుతున్న రైతులు

పట్టించుకోని ఇరిగేషన్ అధికారులు



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇంచార్జి, సెప్టెంబర్ 6)

పుల్లలచెరువు మండలంలో చిన్నకండ్లేరు చెరువు సాగునీటి చెరువుకట్టల పటిష్టత సన్నగిల్లుతున్నా సంబంధిత అధికారులు ప్రజా,ప్రతినిధులు పట్టించుకోకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ మండలంలోని రైతులందరు కేవలం వర్షం మీద ఆధారపడే పంటలు సాగు చేయడం తప్ప మరోమార్గం లేదు. ఎలాంటి సాగునీటి సదుపాయాలు లేవు. అందువల్ల రైతులు పంటలు పండించాలి అంటే చెరువులే ప్రధానం. అయితే గతంలో ఎప్పుడో నిర్మించిన చెరువుకట్టలు పాతబడిపోయి పటిష్టత సన్నగిల్లి కట్టకు గండ్లుపడి తెగిపోయే ప్రమాదం కూడా లేకపోలేదు. మండలంలోని అతి పెద్ద చెరువైన చిన్నకండ్లరు చెరుపుకట్టకు గత ఏడాది గండిపడి నీరంతా వృథాగా పోవటం వలన ఆ చెరువు కింద పంట సాగుచేసిన రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి వచ్చింది. అందువల్ల ప్రస్తుతం తుఫాను వర్షాకాలం మొదలై తరచుగా వానలు కురుస్తుండంతో చెరువులకు 20 అడుగులు మేర నీరు చేరింది. ఇరిగేషన్ అధికారులు కలెక్టర్, సబ్ కలెక్టర్లు ఇటీవల కాలంలో చెరువులను సందర్శించారు. వాస్తవంగా వర్షకాలం మొదలవ్వగానే ఇరిగేషన్ అధికారులు చెరువుల భద్రతపట్ల అప్రమతంగా ఉండాల్సిన అవసరం ఉంది. కానీ ఇక్కడ అలాంటి ఆనవాలు ఏమి కనిపించడం లేదు. అందువలన ఇప్పటికైనా ఇరిగేషన్ అధికారులు చెరువుకట్టల పటిష్టతపై దృష్టి సారించి కట్టలకు మరమ్మతులు చేపట్టాలని రైతులు కోరుతున్నారు. చెరువు కట్టపై చిల్లకంపతో నిండి ఉంది. చినకండ్లేరు చెరువు కింద పంట కాలువలు కూడా అధ్వానంగా తయారయ్యాయి. ముఖ్యంగా చిన్నకండ్లేరు చెరువు పూల సుబ్బయ్య ప్రాజెక్టు పరిధిలో తీగలేరు ఐదు కాలువ అనుసంధానంగా కూడా గత ప్రభుత్వంలో నిధులు కేటాయించిన పనులకు నోచుకోలేదు. నూతన ప్రభుత్వం అయినా నిధులు మంజూరు చేసి పనులు చేపట్లనట్లయితే ఈ చిన్నకండ్లేరు చెరువుకింద దాదాపు 1800 నుంచి 1900 ఎకరాల పొలం ఉందని సాగులోకి వస్తే ఇటు రైతాంగానికి అటు వలసలు వెళ్ళకుండా నివారించడానికి ఉపయోగకరంగా ఉంటుందని ఏళ్ల తరబడి ఈ ప్రాంత రైతులు ఎదురుచూస్తున్నారు. ఇప్పుడు ఉన్న నీటిమట్టం కంటే ఇంకా పది అడుగులు నీరు వస్తే చెరువు కట్టకు ప్రమాదమని చెరువు సందర్శించిన ఇరిగేషన్ ఎస్సీ తెలిపినట్లు రైతులు తెలిపారు. అధికారులు సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు చిన్న కండ్లేరుచెరువు ప్రాజెక్ట్ పనులు రెండు మూడు రోజుల్లో కొంతమేరకైనా మరమ్మతులు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

## సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం వైఫల్యం

ఒంగోలు మాజీ పార్లమెంటు సభ్యులు వైవీ సుబ్బారెడ్డి




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 6)

విజయవాడలో వచ్చిన వరదల కారణంగా ఉత్పన్నమైన సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని, ప్రజలలో వస్తున్న వ్యతిరేకతను కప్పిపుచ్చుకోటానికి రాష్ట్ర ప్రభుత్వం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులపై అక్రమ కేసులుపెట్టి అరెస్టులు చేస్తూ సమస్యలను పక్కదారి పట్టిస్తున్నారని ఒంగోలు మాజీ పార్లమెంటు సభ్యులు వైవీ సుబ్బారెడ్డి అన్నారు. ఒంగోలు వచ్చిన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. కేవలం ప్రభుత్వ నిర్లక్ష్య ఫలితంగా విజయవాడ నగరాన్ని వరదనీరు ముంచేత్తిందని ఒంగోలు మాజీ ఎంపీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వైవీ సుబ్బారెడ్డి ఆరోపించారు. వాతావరణ శాఖ మూడు రోజులుగా భారీ వర్షాలు వస్తున్నాయని చెప్పినా కూడా బుడమేరుకు వరద నీరు భారీ ఎత్తున వస్తున్నా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించకుండా బుడమేరు గేట్లు ఎత్తివేసి విజయవాడ నగరాన్ని అతలాకుతనం (తరువాయి 4లో...)

## గ్రానైట్ పరిశ్రమలో భద్రతా ప్రమాణాలు పాటించాలి



జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్
రామతీర్థం క్వారీ ల్యాండ్ స్లైడ్ జరిగిన సంఘటన ప్రదేశం పరిశీలన
చీమకుర్తి పోలీస్ స్టేషన్‌ను సందర్శన

(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, సెప్టెంబర్ 6)

చీమకుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో రామతీర్థం ఓరియంట్ క్వారీలో ఈరోజు ఉదయం సుమారు 5 గంటల సమయంలో హైవాల్ పెద్ద ఎత్తున రాళ్లు, మట్టి పెళ్ళలు జారిపడ్డాయి. (తరువాయి 4లో...)

## నగరంలో కోలాహలంగా గణనాధులు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 6)

ఒంగోలు నగరంలో వినాయక చవితి సందర్భంగా రకరకాల గణేష్ విగ్రహాలతో కలకలాడుతుంది. విగ్రహాలను ట్రాక్టర్లతో, క్రేన్ల తోటి డప్పుల చప్పుళ్ళతో గణేశుని మండపాలకు తీసుకొని వెళ్తున్నారు. ఒంగోలు నగరంలోని చుట్టూ ప్రక్కల ఉన్న సంతనూతలపాడు, గురువారెడ్డిపాలెం, మద్దిపాడు గ్రామాల నుండి వచ్చి విగ్రహాలను తీసుకొని వెళుతున్నారు. నగరంలో కొన్ని చోట్ల దక్షిణ బజార్లో 30 అడగులుతో మట్టి విగ్రహాన్ని తయారు చేశారు. అలాగే కోర్ట్ సెంటర్ ఆంజనేయస్వామి గుడి వద్ద 29 అడుగుల అతిపెద్ద భారీ గణేష్ విగ్రహాన్ని స్థానికులు ఏర్పాటు చేశారు. కృష్ణుడు గుడి వద్ద 30 అడుగులు విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.







4

## ట్రాక్టర్ ను ఢీకొన్న లారీ 7 మందికి గాయాలు

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, సెప్టెంబర్ 6)

ముందు వెళ్తున్న ట్రాక్టర్ ను వెనక నుండి వచ్చిన లారీ ఢీకొనడంతో 7 మందికి గాయాలైన సంఘటన పెద్దారవీడు మండలంలోని దేవరాజుగట్టు వద్ద శుక్రవారం రాత్రి సమయంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు దొనకొండ మండలంలోని దేసిరెడ్డిపల్లికి చెందిన యువకులు రాయవరం నుంచి వినాయక చవితి సంధర్భంగా గణేష్ విగ్రహం ట్రాక్టర్ పై తీసుకెళ్తుండగా పెద్దారవీడు మండలం దేవరాజుగట్టు సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. ట్రాక్టర్ పైన 11 మంది యువకులు ఉండగా అందులో 7 మందికి గాయాలు అయ్యాయి. వీరందరిని మార్కాపురం జిల్లా వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.





# నగరంలో కోలాహలంగా గణనాధులు














# గ్రానైట్ పరిశ్రమలో భద్రతా ప్రమాణాలు పాటించాలి




దీనికి సంబంధించి జిల్లా ఎస్పీ గారు జరిగిన ప్రదేశాన్ని సందర్శించి, సంఘటన జరిగిన తీరుతెన్నెలు కారణాలను పరిశీలించారు. సంఘటన జరగటానికి గల కారణాలు బ్లాస్టింగ్ వలన, ఇతర కారణాల వలన జరిగిందన్ని కోణాల్లోనూ జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ పరిశీలించి, అధికారులకు పలు సూచనలు తెలియచేశారు. అన్ని కోణాల్లోనూ దర్యాప్తు చేయాలని, అన్ని క్వారీల భద్రతా ప్రమాణాలపై ప్రత్యేక టీములను ఏర్పాటు చేసి, తనిఖీ చేయాలని, ఎవరైనా నిబంధనలకు విరుద్దంగా క్వారీలు నడిపితే, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని చీమకుర్తి సీఐ సుబ్బారావు, ఎస్ఐ కృష్ణయ్యను ఆదేశించారు. అనంతరం పోలీస్ స్టేషన్ స్థితిగతులు, సిబ్బంది పని తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించడానికి చీమకుర్తి పియస్ ను జిల్లా ఎస్పీ సందర్శించి పోలీస్ స్టేషన్ ఆవరణాన్ని,గదులను, రిసెప్షన్ కౌంటర్, స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో లా అండ్ ఆర్డర్, నేర నివారణ వ్యూహాలపై తీసుకుంటున్న చర్యలపై అధికారులను ఆరా తీసి పలు సూచనలు చేసారు. పోలీస్ స్టేషన్ లో పెండింగ్ కేసుల వివరాలు తెలుసుకొని వాటిని త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయాలన్నారు. స్టేషన్లో పనిచేస్తున్న సిబ్బంది వివరాలు,వారి విధుల వంటి వాటిపై ఆరాతీశారు. రాత్రి వేళల్లో పోలీసులు పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, గస్తీ విధులు పటిష్టంగా నిర్వర్తించి నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. పోలీస్ సిబ్బందికి పలు గ్రామాలను కేటాయించాలని, సిబ్బంది తరచు గ్రామాల్లో పర్యటిస్తూ అక్కడి పరిస్థితులపై ఎప్పటికప్పుడు దృష్టి సారించాలన్నారు. ఎస్పీ వెంట ఎస్బి ఇన్స్పెక్టర్ కెవి రాఘవేంద్ర, చీమకుర్తి సీఐ సుబ్బారావు, ఎస్ఐ కృష్ణయ్య, పోలీసు సిబ్బంది ఉన్నారు.



## సంగం మండలంలో జిల్లా కలెక్టర్ ఆనంద్ పర్యటన




**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 6)**

సంగం గ్రామంలో ఉపాధి హామీ పనులను జిల్లా కలెక్టర్ ఆనంద్ పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీలతో కలెక్టర్ మాట్లాడారు. సంగం గ్రామంలో చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని తనిఖీ చేసి, అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రతిరోజు జిల్లాలో ఒక లక్ష మందికి ఉపాధి హామీ కింద పనులు కల్పించడమే లక్ష్యంగా ఉపాధి హామీ పనులపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు కలెక్టర్ తెలిపారు. పంచాయతీల జనరల్ ఫండ్, 15వ ఆర్థిక సంఘం నిధులను వినియోగించి జిల్లాలోని మేజర్ పంచాయతీల్లో ఎస్ డబ్ల్యూ పిసి (చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం) షెడ్లను పూర్తిగా వినియోగంలోకి తీసుకురావడానికి చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ వివరించారు.

## స్వాతంత్ర సమరయోధులు

### వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణకు సమావేశం



**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, సెప్టెంబర్ 6)**

మాచర్ల పట్టణంలో స్వాతంత్ర సమరయోధులు వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణకు వడ్డెర సమావేశం జరిగింది. సమావేశంలో వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణకి కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో విగ్రహ కమిటీ చైర్మన్ కొమర అనంతరాములు, విగ్రహ కమిటీ వైస్ చైర్మన్. ఓర్సు శంకరరావు, విగ్రహ కమిటీ ప్రధాన కార్యదర్శి. చల్లా పిచ్చయ్య, విగ్రహ కమిటీ కోశాధికారి బత్తుల మల్లికార్జునరావు, విగ్రహ కమిటీ ప్రచార కార్యదర్శి. ఓర్సు క్రాంతి కుమార్, విగ్రహ కమిటీ గౌరవ సలహాదారులు కొమెర దుర్గారావు, విగ్రహ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుంజ కృష్ణ, విగ్రహ కమిటీ సహాయ కార్యదర్శి. కొమెర శ్రీను, వడ్డెర ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఏఎస్ పేట దర్గాను సందర్శించి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న కలెక్టర్ ఆనంద్



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 6)**

ఏఎస్ పేట దర్గాను నెల్లూరు జిల్లా కలెక్టర్ ఆనంద్ సందర్శించి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. దర్గాలో భక్తులకు కల్పించాల్సిన వసతి, సౌకర్యాలు, దర్గా అభివృద్ధికి చేపట్టాల్సిన కార్యక్రమాలపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

## సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం వైఫల్యం

చేశారని పేర్కొన్నారు. వరద నీటిలో ఇబ్బందులు పడుతున్న ప్రజలనుండి వ్యతిరేకత వస్తుందని ప్రధాన సమస్యను డైవర్ట్ చెయ్యడానికే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులను అక్రమ కేసులు పెట్టి జైళ్ళల్లో పడవేస్తూ విషయాన్ని పక్కదారి పట్టిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ విషయాలపై న్యాయపోరాటం చేస్తామని ప్రజలందరూ జరుగుతున్న పరిణామాలను గమనిస్తున్నారని ఆయన అన్నారు. ఒంగోలు వచ్చిన వైవి సుబ్బారెడ్డిని పలువురు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి వారి సమస్యలను విన్నవించుకున్నారు.

# వరద ప్రభావిత ప్రాంత ప్రజలకు ప్రభుత్వం అండగా ఉంటుంది

ఎమ్మెల్యే జూలకంటి





(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, సెప్టెంబర్ 6)

మాచర్ల నియోజకవర్గం మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ వరద ప్రభావిత ప్రాంత ప్రజలకు ప్రభుత్వం అండగా ఉంటుందని జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. శుక్రవారం విజయవాడలోని వరద ప్రభావిత ప్రాంతాలలో 4వ రోజు ఆయన పర్యటించారు. చిట్టినగర్ 46వ డివిజన్లో పర్యటించిన ఆయన ఆ ప్రాంత ప్రజల యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభావిత ప్రాంత ప్రజలకు త్రాగునీరు ఆహారం బిస్కెట్లు అందజేశారు. ప్రజలు అధైర్య పడాల్సిన పనిలేదని ప్రభుత్వం ప్రజలకు ఎప్పుడు అండగా ఉంటుందని పరిసరాలను మీ గృహాలను శుభ్రం చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని అన్నారు. వరద ప్రాంతాలలో జరిగిన నష్టాన్ని అధికారులు అంచనా వేసి సహాయ, సహకారాలు అందజేస్తారని వారికి భరోసా కల్పించారు.

# రాష్ట్ర ప్రజలకు వినాయక చవితి పండగ శుభాకాంక్షలు

మాజీ మంత్రి శిద్దా రాఘవరావు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 6)



మాజీ మంత్రి శిద్దా రాఘవరావు రాష్ట్ర ప్రజలకు వినాయక చవితి పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. వినాయక చవితి పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. మీరు తలపెట్టిన ప్రతి కార్యం ఆ గణనాధుని ఆశీస్సులతో విజయం సిద్ధించాలని విఘ్నాలు కలగకుండా కాపా డాలని ఆ వినాయకుని ప్రార్థిస్తున్నట్లు ఆయన ఆశీస్సులు మీకు మీ కుటుంబ సభ్యులకు ఉండాలని కోరుకుంటూ వినాయక చవితి పండగ సంతోషంగా జరుపుకోవాలని కోరుకుంటున్నట్లు శిద్దా రాఘవరావు ఒక ప్రకటనలో తెలిపారు.

# సముద్ర నిమజ్జన స్థలాలను పరిశీలించిన కందుకూరు డీఎస్పీ





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 6)

మండల పరిధిలో శుక్రవారం రోజున కందుకూరు డిఎస్పీ , కందుకూరు సిఐ, గుడ్లూరు సిఐ, ఉలవపాడు ఎస్ఐ రానున్న వినాయక చవితి వినాయక నిమజ్జన కార్యక్రమాలు సందర్భంగా వినాయక నిమజ్జనం జరిగే ప్రదేశాలైన రామాయపట్నం అలగాయపాలెం గ్రామాలను సందర్శించి అక్కడ, పరిస్థితులను పరిశీలించి, తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్త చర్యల గురించి చర్చించుకొని అక్కడున్న, స్థానిక ప్రజలతో కూడా మాట్లాడి వారి యొక్క సహకారం కూడా కోరారు. నిమజ్జన సమయంలో ఎవరూ కూడా మద్యం సేవించి నిమజ్జన కార్యక్రమంలో సముద్రంలోకి వెళ్ళవద్దు అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు డీఎస్పీ కందుకూరు సిఐ గుడ్లూరు సిఐ, ఉలవపాడు ఎస్ఐ పాల్గొన్నారు.

# సొంత మీడియాతో అసత్య ప్రచారాలు

## – అధికారంలో ఉన్న ఐదేళ్ళలో ఒక్క ప్రాజెక్టు నిర్మించలేదు

## – మాజీ ముఖ్యమంత్రి జగన్ పై బీద సంచలన వ్యాఖ్యలు

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 6)

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర సంచలన వ్యాఖ్యలు చేశారు. ఐదేళ్ళుగా జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉండి ఏ ఒక్క ప్రాజెక్టు కూడా నిర్మించకుండా తన సాక్షి దినపత్రికలో, సాక్షి ఛానల్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. శుక్రవారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగు రోజుల నుంచి బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండంగా విజయవాడలో అతి భారీ వర్షాలతో, వరదలతో విజయవాడ పట్టణం మొత్తం మునిగిపోయి బాధితులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి కూటమి నేతలు వరద బాధితుల కోసం అహర్నిశలు కష్టపడి పనిచేస్తుంటే జగన్మోహన్ రెడ్డి తన సొంత మీడియా ద్వారా అసత్య ప్రచారాలు చేస్తున్నారని రవిచంద్ర ఆరోపించారు. విజయవాడ పట్టణంలో ఎప్పుడూ రానంత వర్షం పడడం పట్టణం మునిగిపోవడంతో వరద కష్టాల్లో ఉన్న బాధితులకి కలెక్టర్ కార్యాలయంలోనే ఉండి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బాధితుల




కోసం ఏ ముఖ్యమంత్రి చేయలేనంత పనిని డ్రోన్ ద్వారా ఆహారాలు పంపిణీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఎవరైనా సహాయం చేస్తుంటే దాన్ని సమర్థించాల్సింది పోయి ఒక ప్రతిపక్ష హెూదా కూడా పనికిరానటువంటి జగన్మోహన్ రెడ్డి తన సొంత మీడియాలో అసత్య ప్రచారాలు చేయటం ఏందని ఆయన ప్రశ్నించారు. విజయవాడలోని కృష్ణా బ్యారేజ్ వద్ద రిటైనింగ్ వాల్ గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోనే నిర్మించడం జరిగిందని ఆయన తెలిపారు. బుడమేరులో వరదలు వచ్చి పట్టణమంతా మునిగిపోవడంతో తెలుగుదేశం ప్రభుత్వమే కారణమని జగన్మోహన్ రెడ్డి చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. గత ఐదేళ్లు రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ఈ రాష్ట్రానికి ఏమి చేశారు అని సవాల్ విసిరారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎక్కడికి వచ్చిన పరదాలు కట్టుకుని రావడం తప్ప ఈ రాష్ట్రానికి ఆయన ఉన్న పదవీకాలంలో ఏ ఒక్క ప్రాజెక్టు అన్న తీసుకొని వచ్చి న్యాయం చేశారా అని ఆయన అన్నారు. కనీవినీ ఎరుగనిరీతిలో విజయవాడలో వరదలు రావడంతో ఏ ముఖ్యమంత్రి చేయలేనంత తమ నాయకుడు నారా చంద్రబాబు నాయుడు రాత్రింబగళ్లు బాధితుల కోసం అహర్నిశలు కృషిచేసి ఆదుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. ఇప్పటికైనా జగన్మోహన్ రెడ్డి తన అసత్య ప్రచారాలను మానుకోవాలని ఆయన హితవు బలికారు.

ఈ పత్రిక విలేకరుల సమావేశంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్చార్జి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి చేజర్ల విజయభాస్కర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ తాళ్లపాక అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితి ఉత్సవాలను విజయవంతం చేయండి

**కనీవిని ఎరుగని రీతిలో లంబోదర సెంటర్లో గణేష్ చతుర్థి వేడుకలు**
**కనువిందు చేయనున్న గరుడ వాహన షత్భుజ లంబోదరుడు**
**ప్రత్యేకంగా 21 కేజీల లడ్డూ**
**హైదరాబాద్ సినీ కళాకారుల రాక**
**బిగ్ బాస్ ఆదిరెడ్డి, రీతు చౌదరి, సుప్రితా నాయుడు**
**ఉత్సవ కమిటీ నిర్వాహకుడు నూకరాజు మదన్ కుమార్ రెడ్డి**




(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 6)

నెల్లూరు నగరంలోని లంబోదర సెంటర్లో కనీవిని ఎరగని రీతిలో వినాయక చవితి ఉత్సవాలను నిర్వహిస్తున్నామని, వీటిలో ప్రతి ఒక్కరు భాగస్వాములై విజయవంతం చేయాలని లంబోదర సెంటర్లో ఉత్సవ సమితి నిర్వాహకులు నూకరాజు మదన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు లంబోదర సెంటర్లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మొత్తం ఐదు రోజులు పాటు ఈ ఉత్సవాలు సాగుతాయన్నారు. గణేష్ చతుర్థి వేడుకలు వైభవంగా నిర్వహించేందుకు ప్రత్యేకంగా ఆకట్టుకునేలా తంజావూరు సెట్టింగ్ ను వేసామన్నారు. ఈ ఏడాది ప్రత్యేకంగా గరుడ వాహన షత్భుజ లంబోదరుడును ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రత్యేకంగా 21 కేజీల లడ్డును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 7 నుంచి 11వ తేదీ వరకు వినాయక చవితి ఉత్సవాలు ఉంటాయని, ఈ ప్రాంతాల్లో ఉన్న ప్రతి ఒక్కరినీ కలుపుకొని వారందరి సహాయ, సహకారాలు తీసుకుంటామని వివరించారు. ఏడో తేదీ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఉంటుందని, 8 వ తేదీ పాట కచ్చేరి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హైదరాబాద్ సినీ కళాకారుల అయిన బిగ్ బాస్ ఆదిరెడ్డి, రీతు చౌదరి, సుప్రితా నాయుడు హాజరవుతారన్నారు. అనంతరం అదే రోజు లడ్డు వేలం పాట, వ తేదీ పూలంగి సేవ,10 వ తేదీ పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. చివరి రోజు హైదరాబాద్ వారి డీజే, కోలాటం, నవరంజి మేళం, విజయవాడ తిన్మార్, తప్పిట గుళ్ళు, జెండా గారడి, కీలు గుర్రాలు, రాజస్థాన్ గొడుగులు, రాజస్థాన్ ఒంటెలు తదితర వాటితో అట్టహాసంగా స్వామి వారి ఊరేగింపు కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో దాట్ల చక్రవర్ధన్ రెడ్డి, ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు దాట్ల చక్రవర్ధన్ రెడ్డి, అన్ లిమిటెడ్ బిల్డింగ్ అధినేత మాలకొండ రెడ్డి, బిల్డర్ శ్రీధర్ రెడ్డి, అశోక్ రెడ్డి, కృష్ణారెడ్డి, నరసింహారెడ్డి, శ్రావణ్, అశోక్ రెడ్డి, నరసారెడ్డి నరహరి, కిరణ్, భాస్కర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# దామచర్ల సక్కుబాయమ్మ ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో అధ్యాపకుల పరిచయం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 6)

స్థానిక దామచర్ల సక్కుబాయమ్మ ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సరంలో చేరిన విద్యార్థులకు దీక్షారాంబ్ కార్యక్రమాలు భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.కళ్యాణి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం కళాశాలలో ప్రవేశం పొందిన వారికి కళాశాలలోని వివిధ విభాగాలతో అందరి అధ్యాపకులతో పరిచయం, అవగాహన కల్పించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా కళాశాల సంబంధించిన విషయాలన్నీ తెలుసుకోవచ్చున్నారు. మరి ముఖ్యంగా అందరికీ అందుబాటులో ఉండే సేవలు , వివిధ కోర్సులు గురించి ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ శ్రీనివాసరావు, ఎం.సుధారాణి, కె.అరుణకుమారి, జెకెసి కోఆర్డినేటర్ డాక్టర్ ఏవి రాజ్యలక్ష్మి, ఇతర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని విద్యార్థినులకు తెలియజేశారు. నేటికీ నిరంతరంగా కొనసాగుతూ ఉంది.



# జీవీఎస్ఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 6)

మండల కేంద్రమైన ఉలవపాడు జీవిఎస్ఎమ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు శుక్రవారం ప్రధానోపాధ్యాయులు జి శివ నాగేశ్వరావు సహకారంతో విద్యార్థిని విద్యార్థులకు చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్వారి అధ్వర్యంలో హెచ్ఐవి, ఎయిడ్స్ క్షయ, సుఖవ్యాధులు, డ్రగ్స్, పచ్చబొట్లు మొదలగు వ్యాధులు పై ఇంటెన్సిఫైడ్ ఐఈసీ క్యాంపెయిన్ ప్రోగ్రామ్ ఏర్పాటు చేయడం జరిగింది. స్థానికలింక్ వర్కర్ వీరమల్లు రవీంద్ర మాట్లాడుతూ హెచ్ ఐ వి,సుఖవ్యాధులు నివారణకు అవసరమైన పరిజ్ఞానం, నైపుణ్యాలు,సమాచారంతో ప్రమాదకరమైన ప్రవర్తనలు గురించి నేటి బాలలైన విద్యార్థినీ విద్యార్థులు చెడు వ్యసనాలకు లోనై తమ భవిష్యత్ ను పాడుచేసుకుంటున్న విషయాలు వివరించి ముఖ్యంగా మత్తుమందులు (డ్రగ్స్) గంజాయివాడకం, పందేములు( బెట్టింగ్స్), పచ్చబొట్లు (టాటూ) లకు అలవాటుపడి వీటితో పాటు అసురక్షిత లైంగిక సంబధాలు పెట్టుకుని హెచ్ఐవి బారిన పడి జీవితాలను నష్టపరచుకుంటున్నారని తెలిపారు. సహ లింక్ వర్కర్ రెబ్బవరపు భాస్కర్ మాట్లాడుతూ హెచ్ఐవి ఏ విధంగా వస్తుంది, ఏవిధంగా రాదో, సుఖవ్యాధులు లక్షణాలు చికిత్సా విధానం నివారణ, నిర్మూలన కార్యక్రమాలు గురించి అంతేగాక హెచ్ఐవితో జీవిస్తున్న వారిపట్ల వివక్షత,చిన్నచూపు తగదని మనలో ఒకరిగా వారిని చూడాలని వివరించడం జరిగింది. ఉపాధ్యాయులు అదిశేషయ్య మాట్లాడుతూ హెచ్ఐవి, ఎయిడ్స్ అంటువ్యాధి కాదు అని అంటించుకోను వ్యాధి అని కనుక ప్రతి విద్యార్థి పూర్తి అవగాహనా కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జి శివనాగేశ్వరరావు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, వీరమల్లు రవీంద్ర, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# కావలి నియోజకవర్గ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు

కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి

(షణ్ముఖ వెలుగు, కావలి, సెప్టెంబర్ 6)



మన మొదటి పూజలన్నీ గణ నాథుడికే. విఘ్నాలను తొలగించే ఆ వినాయకుడి ఆశీస్సులతో, మీరు చేపట్టే ప్రతి పని సంపూర్ణంగా విజయవంతం కావాలని ప్రార్థిస్తున్నట్లు కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి ఆకాంక్షించారు. ఏకదంతుడి కృపతో మీ జీవితాల్లో సుఖ సంతోషాలు నిండాలి. క్షేమ స్థైర్య ఆయురారోగ్యాలను బొజ్జగణపయ్య మీకు చేకూర్చాలి. బంధుమిత్రులతో కలసి ఆనందోత్సాహాలతో పండుగను జరుపుకోవాలని కోరుకుంటూ అందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి తెలిపారు.

# నేలటూరు వాసులపై పగబట్టిన కాకాణి



**ఉద్దేశపూర్వకంగానే ఆర్ ఆర్ కాలనీల నిర్మాణాల్లో జాప్యం**
**త్వరితగతిన పనులు పూర్తి చేయించి కాలుష్య కోరల నుంచి మేం విముక్తి కల్పిస్తాం**
**ప్రతి కుటుంబంతో సంతోషభరిత వాతావరణంలో గృహ ప్రవేశం చేయిస్తాం**
**నాణ్యత విషయంలో రాజీ ప్రసక్తే లేదు**
**పనులు పక్కాగా జరిగేలా పర్యవేక్షించే బాధ్యత అధికారులదే**
**వైసీపీ ఐదేళ్ల పాలనలో ఒక్క రోజైనా ఈ కాలనీ వైపు చూసే తీరిక కాకాణి గోవర్ధన్ రెడ్డికి దొరకలేదా?**
**ఐదేళ్లు కలెక్షన్లలో మునిగితేలుతూ ప్రజా సమస్యలు పట్టించుకోకపోవడం దురదృష్టకరం**
**మీడియాతో ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి**







**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 6)**

నెల్లూరు రూరల్ మండలం మాదరాజుగూడూరు, ధనలక్ష్మీపురం ప్రాంతంలో నేలటూరు వాసుల కోసం చేపట్టిన ఆర్ అండ్ కాలనీల నిర్మాణాలను సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పరిశీలించారు. వివిధ స్థాయిల్లో ఉన్న నిర్మాణాలను పరిశీలించి ఐదేళ్లుగా జరిగిన జాప్యంపై ఆవేదన వ్యక్తం చేశారు సోమిరెడ్డి. కోటంరెడ్డి గిరిధర్ రెడ్డితో కలిసి అధికారులతో చర్చించడంతో పాటు స్టీల్ నాణ్యతపై ఆరా తీశారు. ఎస్వీ యూనివర్సిటీ ఆధ్వర్యంలో స్టీల్ క్వాలిటీ చెక్ చేయించి పనులు నాణ్యతతో చేయించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. బొగ్గు ఆధారిత పవర్ ప్రాజెక్టుల కారణంగా వెదజల్లుతున్న కాలుష్యంతో నేలటూరు ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. నేలటూరు గ్రామస్తులకు మాదరాజు గూడూరు వద్ద 309 ఇళ్లు, నేలటూరు పాళెం వాసులకు ధనలక్ష్మీపురం వద్ద 171 ఇళ్ల నిర్మాణానికి 2018 అక్టోబర్ లో శంకుస్థాపన చేశామన్నారు. మాదరాజు గూడూరు వద్ద ఒక్కో ఇంటి నిర్మాణానికి 30 అంకణాలు, ధనలక్ష్మీపురం వద్ద 25 అంకణాల స్థలం కేటాయించామన్నారు. ధనలక్ష్మీపురం వద్ద అంకణం రూ.2 లక్షలు, మాదరాజుగూడూరు వద్ద అంకణం రూ.1 లక్ష పలుకుతోందన్నారు. ఒక్కో ఇంటిని రూ.17 లక్షలు వెచ్చించి 9.7 అంకణాల కట్టుబడి చేసేలా నిధులు మంజూరు చేశామన్నారు. మొత్తంగా కట్టుబడికి రూ.102 కోట్లు వెచ్చిస్తున్నాం. ఇళ్ల స్థలాల విలువ రూ.220 కోట్లుగా ఉందని, మొత్తంగా రూ.320 కోట్ల విలువైన కాలనీలను నేలటూరు ప్రజలకు అందించబోతున్నామన్నారు. జగన్మోహన్ రెడ్డిలాగా పల్లెల్లో 9 అంకణాలు, అర్బన్ ప్రాంతంలో 6 అంకణాలు ఇరుకిరుకు స్థలాలను మేం ఇవ్వడం లేదన్నారు. ఇళ్ల నిర్మాణం నాణ్యత విషయంలోనూ రాజీ పడే ప్రసక్తే లేదని ఇంజనీరింగ్ అధికారులకు స్పష్టం చేశారు. 2022లో ఎస్వీ యూనివర్సిటీ ఆధ్వర్యంలో పనులను చెక్ చేసి నిర్మాణాలు నాణ్యతతోనే ఉన్నాయని తేల్చారు. పెద్ద ప్రాజెక్టులో జరుగుతున్న నేపథ్యంలో చిన్నచిన్న డిఫెక్ట్స్ వచ్చినా రెక్టిఫై చేసి నాణ్యతతో పని జరిగేలా చూడాలని ఆదేశించారు. ఇప్పటికే జగనన్న కాలనీల ఇళ్ల నిర్మాణం, ఇరిగేషన్ పనుల విషయంలో జరిగిన అక్రమాలపై విజిలెన్స్ విచారణ కోరినట్లు తెలిపారు. నాణ్యత విషయంలో రాజీపడి అధికారులు బలికావొద్దన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో అప్పటి ఎమ్మెల్యే, మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మూడు పూట్లా తిని, కోట్లు రూపాయలు దోచేయడమే పనిగా పెట్టుకున్నాడన్నారు. వళ్లు పెంచుకుని కొవ్వు తీయించుకోవడానికి బేరియాట్రిక్ సర్జరీలు చేయించుకోవడం తప్ప పేదల బాధలు ఆయనకు పట్టలేదన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో సాఫీగా సాగిన పనులను వైసీపీ అధికారంలోకి రాగానే ఆపేందుకు మనస్సు ఎలా వచ్చిందో చెప్పాలన్నారు. డైలీ కలెక్షన్లు లెక్కపెట్టుకోవడం..ఇసుక, ఎర్రమట్టి, మట్టి, క్వార్జ్ అమ్ముకోవడంతోనే ఆయనకు ఐదేళ్ల పాటు తీరిక లేకుండా గడిచిపోయిందన్నారు. ఇళ్ల నిర్మాణం ఈసమెత్తు కూడా జరిపించలేకపోయిన కాకాణి నేలటూరు ప్రజలకు ఏమని సమాధానం చెబుతాడన్నారు. కలెక్షన్ మాత్రం తెలుసు..ప్రజలకు మంచి చేయడం చేతకాదని చెబుతావా అన్నారు. ఇప్పుడు మళ్లీ టీడీపీ ప్రభుత్వం రావడంతో కాంట్రాక్టర్లకు పెండిగ్ బిల్లుల చెల్లింపునకు చర్యలు తీసుకోవడంతో పాటు తిరిగి ఇళ్ల నిర్మాణం చేపడుతున్నామన్నారు. ఐదేళ్ల పాటు పనులు ఆగిపోవడంతో ఇనుము తుప్పు పట్టడం, ధరలు పెరిగిపోవడం తదితర సమస్యలు వస్తున్నాయన్నారు. దొంగలు పడి ఎంతో విలువైన సామగ్రిని ఎత్తుకెళ్లిపోయారన్నారు. జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో ఒక విధమైన దోపిడీ జరిగితే, సర్వేపల్లిలో కాకాణి కనుసన్నల్లో మరోవిధమైన దోపిడీ జరిగిందన్నారు. ఇకపై అలా జరగనివ్వం..ప్రతి పని విషయంలో నాణ్యత ఉండాల్సిందే..పేదలకు మంచి జరగాల్సిందేనని స్పష్టం చేశారు. జగనన్న పుణ్యాన రాష్ట్రం మునిగిపోయింది. ఇప్పుడిప్పుడే చంద్రబాబు నాయుడు నాయకత్వంలో వ్యవస్థలు గాడిన పడుతున్నాయన్నారు.

# పాఠశాలలో ఆర్వోప్లాంట్లను మరమ్మతులు చేపట్టాలి

## ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి







**(షణ్ముఖ వెలుగు, చిత్తూరు, సెప్టెంబర్ 6)**

చిత్తూరు జిల్లా పరిషత్ జనరల్ బాడీ సమావేశంలో ఉపాధ్యాయులు, విద్యారంగ సమస్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై తీవ్ర స్థాయిలో ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మండిపడ్డారు. ఎమ్మెల్సీ చంద్ర శేఖర్ రెడ్డి మాట్లాడుతూ వర్క్ అడ్జస్ట్మెంట్‌లో భాగంగా జరిగిన కౌన్సిలింగ్‌లలో టీచర్స్ నుంచి వచ్చిన గ్రీవెన్స్‌లు పరిష్కరించకుండా అడ్జస్ట్మెంట్ పూర్తి చేయడం అన్యాయమన్నారు. సీబీఎస్‌ఈ విద్యా ప్రమాణాలు మెరుగుపరచడంలో భాగమైన బైజుస్ ట్యాబుల నిర్వహణపై అధికారులు పట్టించుకోక పోవడం సరికాదన్నారు. పిల్లలకి సురక్షితమైన తాగునీరు అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వ పాఠశాలల్లో కోట్ల రూపాయలతో ఆర్వో వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్లలో జిల్లాలో 144 వరకు మరమ్మతులకు గురై నిరూపయోగంగా తయారు అయ్యాయని, వాటికీ తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలని కోరారు. ఆర్వో ప్లాంట్ల మరమ్మతులపై తాను ప్రత్యేకంగా చర్య తీసుకుంటానని కలెక్టర్ బదులిచ్చారు. జిల్లా పరిషత్ జనరల్ బాడి మీటింగ్‌కు విద్యాశాఖ అధికారులు హాజరుకాక పోవడం వాళ్ళ నిర్లక్ష్యాన్ని సూచిస్తుందని, ఇది పునరావృతం కాకుండా చూడాలని కలెక్టర్‌ని కోరారు. స్టూడెంట్స్ ఎన్రోల్మెంట్‌డేటాను తప్పుగా చూపి వర్క్ అడ్జస్ట్మెంట్‌లో అధికారులు తమకు అనుకూలమైన వారికి మేలు జరిగేలా చేయడంతో చాలా స్కూల్స్‌కి టీచర్ల కొరత ఏర్పడిందని, దీని మీద ఉపాధ్యాయులు గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు కదా.. వాటి పరిష్కరానికి ఏమి చర్యలు తీసుకున్నారని ఎమ్మెల్సీ గట్టిగా ప్రశ్నించారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాల్లో హైస్కూల్ ప్లస్ పాఠశాలల్లో వర్క్ అడ్జస్ట్మెంట్ చేయనందున ఉపాధ్యాయుల కొరత అధికంగా ఉంది. దీనిపై ఏ విధమైన చర్యలు తీసుకున్నారో చెప్పాలని కోరారు. మూడు నెలలు గడుస్తున్నప్పటికీ ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయుల సర్దుబాటు చేయకపోతే పాఠశాలలు మనుగడ ఎలా సాగిస్తాయో అధికారులు ఆలోచించాలన్నారు. ఉపాధ్యాయుల వాస్తవ విద్యార్హతలు తదితర డేటాను ఆన్ లైన్ సాఫ్ట్‌వేర్‌లో సరిగా చూపకుండా ఉన్నందున .. వర్క్ అడ్జస్ట్మెంట్లో నిజాయితీగా ఎంటర్ చేసిన టీచర్లకు అన్యాయం జరిగిందన్న విషయం మీ దృష్టికి వచ్చిందా.. వస్తే ఏమి చర్యలు తీసుకున్నారు. ఇలా విద్యాశాఖ అధికారులు వారికి కావలసిన టీచర్లకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని..ఆంధ్ర జ్యోతి, పత్రికల్లో వచ్చిన వర్తలపై మీరు ఏమి చర్యలు తీసుకున్నారు. నాడు-నేడు కార్యక్రమం కింద చేపట్టిన పనులను అసంపూర్తిగా వదిలివేయడంతో విద్యార్థులకు అవి ప్రమాదకరంగా తయారవుతున్నాయని, కావున విద్యార్థులు ఆ భవనాల వద్దకు వెళ్లకుండా తాత్కాలికంగా ముళ్ళకంచలు ఏర్పాటు చేయాలని అధికారులకు తెలిపారు.

# సైబర్ నేరగాళ్లతో తస్మాత్ జాగ్రత్త

## ఎస్పీ ఎ ఆర్ దామోదర్



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు,సెప్టెంబర్ 6)**

దొంగతనం చేసిన ఫోన్ నుండి డబ్బులని కొట్టేస్తూ సైబర్ నేరగాళ్ళు దొరక్కుండా ఉండటం కోసం సాధారణ ప్రజలను ఎలా ఇరికిస్తున్నారో ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ప్రజలకి వివరించారు. సీఎస్సి పాయింట్, మీసేవ, మనీ ట్రాన్సర్ షాప్ వద్దకి వెళ్లి, నా ఫోన్ స్విచ్ ఆఫ్ అయింది, మా ఫ్రెండ్, బంధువు మీకు ఫోన్ పే, గూగుల్ పే ద్వారా డబ్బులు పంపిస్తారు. నాకు డబ్బులు ఇవ్వండి అని మాయ మాటలు చెప్పి, దొంగతనం చేసిన ఫోన్ నుండి ఫోన్ పే, గూగుల్ పే ద్వారా డబ్బులు ట్రాన్సుర్ చేపిస్తారు. షాప్ వాళ్ళు కూడా కమిషన్ వస్తుంది అని వాళ్ళ ఐడి ప్రూఫ్స్ ఏమి తీసుకోకుండా డబ్బులు ఇస్తున్నారు. తరువాత డబ్బులు పోగొట్టుకున్న వ్యక్తి సైబర్ క్రైమ్‌లో కంప్లైంట్ చేయడంతో డబ్బులు పడ్డ అకౌంట్ ని సైబర్ క్రైమ్ డిపార్టుమెంటు వాళ్ళు బ్లాక్ చేస్తున్నారని ఎస్పీ తెలిపారు. ప్రజలు, వ్యాపారస్తులు ఈ తరహా మోసలబారిన పడకుండా ఎస్పీ పలు సూచనలు పాటించాలని తెలిపారు. బ్యాంకింగ్ సర్వీస్ ఉన్న పాయింట్స్ ఉండి ఆన్లైన్ లో డబ్బులు తీసుకుంటూ, క్యాష్ ఇచ్చే వాళ్ళు షాప్ లో తప్పనిసరిగా సీసీటీవీ కెమెరాలు పెట్టుకోవాలి. డబ్బులు పంపే అకౌంట్ యొక్క ఆధార్, పాన్ కార్డ్స్ తీసుకోని వెరిఫై చేసుకొని మాత్రమే డబ్బులు ఇవ్వాలి. ఆన్లైన్ ద్వారా మీకు డబ్బు వచ్చే అకౌంట్లో వున్నా వివరాలు, డబ్బు కోసం మీ వద్దకు వచ్చిన వ్యక్తి సరి చూసుకొని నిర్ధారించుకున్న తర్వాతే డబ్బులు ఇవ్వాలి. మా ఫ్రెండ్ లేదా ఓనర్ మీకు డబ్బులు పంపిస్తారు నాకు డబ్బులు ఇవ్వండి మీ దగ్గరకి వస్తే డబ్బులు ఇవ్వకండి పైన చెప్పిన విషయాలు పాటించకుండా మీరు డబ్బులు ఇస్తే మీ అకౌంట్ బ్లాక్ అవుతుంది మీపై కేసులు నమోదు అయ్యే అవకాశం కూడా ఉందని ఎస్పీ హెచ్చరించారు. సైబర్ నేరగాళ్ళు బ్యాంకు ఏటీఎం సెంటర్ వద్ద ఉండి కార్డు పనిచేయడం లేదు, మీకు ఫోన్ పే చేస్తాను నాకు కొంచం డబ్బులు డ్రా చేసి ఇవ్వండి అని చెప్పి, కొట్టేసిన ఫోన్ నుండి మీ అకౌంట్ కి డబ్బులు పంపి, మీ ద్వారా డబ్బులు డ్రా చేపించి ఈ క్రైమ్ లో మిమ్మల్ని భాగస్వాములుని చేస్తారు. మీ అకౌంట్ కూడా ఫ్రీజే అవుతుందని జాగ్రత్తగా ఉండాలని ఎస్పీ తెలిపారు. ఈ మధ్యకాలంలో ఏ ఐ టూల్స్‌ని ఉపయోగించి మీ వాయిస్ ని క్లోన్ చేస్తున్నారు. క్లోన్ చేసిన వాయిస్ ఉపయోగించి, కొత్త నెంబర్‌తో మీ బంధువులకి, మీ ఇంట్లో వాళ్ళకి ఫోన్ చేసి మీరు మాట్లాడినట్టే ఉండే వాయిస్‌తో నా ఫోన్ స్విచ్ ఆఫ్ అయిందని, అర్జెంటు గా నేను చెప్పిన నెంబర్ కి డబ్బులు పంపు , ఆక్సిడెంట్ అయింది అర్జెంట్ గా డబ్బులు పంపు అని అడుగుతున్నారు. చాలా మంది వెంటనే డబ్బులు పంపించి మోసపోతున్నారని చెప్పారు. వీరిలో ఎక్కువగా తల్లిదండ్రులు, దగ్గరి బంధువులు మోసపోతున్నారు . అలా పంపిన డబ్బులని కూడా మీ సేవ సెంటర్, సీసీఎస్ పాయింట్ వాళ్ళకే పంపించి, వాళ్ళ దగ్గర డబ్బులు తీసుకుని, వాళ్ళని కూడా మోసం చేస్తున్నారని తెలిపారు. మీకు తెలిసిన వాళ్ళు అని చెప్పి, వారి మొబైల్ నెంబర్ నుండి కాకుండా కొత్త నెంబర్ నుండి ఫోన్ చేసి డబ్బులు అడిగితే డబ్బులు పంపకండి , మీకు ఫోన్ చేసిన వ్యక్తీ తో క్లారిటీ గా మాట్లాడి, వాళ్ళ అసలు ఫోన్ నెంబర్ కి కాల్ చేసి నిర్ధారణ చేసుకున్న తరువాతే పంపండి , లేదా వీడియో కాల్ చేసి చేసికొని పంపించండని ఎస్పీ సూచించారు. మీరు సైబర్ క్రైమ్ బాధితులైతే 1930 ని సంప్రదించాలని ఎస్పీ తెలిపారు.

# పత్తి రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

## మేకపోతుల శ్రీనివాసరెడ్డి



**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, సెప్టెంబర్ 6)**

ఇటీవల కురిసిన భారీ వర్షాల ధాటికి పంట నష్టం జరిగిన రైతులకు నష్ట పరిహారం చెల్లించి వెంటనే ఆదుకోవాలని ఉమ్మడి గుంటూరు జిల్లా సీపీఐ రైతు సంఘం మాజీ అధ్యక్షులు మేకపోతుల శ్రీనివాసరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భారీ వర్షాలకు నీట మునిగిన పంట పొలాలను బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయంలో శ్రీనివాసరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ నాలుగేళ్లుగా కాలం కలిసి రాక రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. కనీసం ఈ సంవత్సరమైనా పంటలు పండుతాయని ఆశించిన రైతాంగానికి అకాల వర్షం నట్టేట ముంచిందన్నారు. దీంతో వేలాది ఎకరాల పత్తిపైరు ఎర్రబడిందని, ఇక ముదురు పత్తి కైతే గూడ రాలిపోయి కాయలు కుళ్ళిపోయినట్లు గుర్తించామన్నారు. వేలకు వేలు అప్పులు చేసి పెట్టిన పెట్టుబడుల తోపాటు ఆరుగాలం శ్రమించిన కష్టం కూడా వృధా అయిందన్నారు. జరిగిన నష్టాన్ని వ్యవసాయాధికారులచే సర్వే చేపించి, పెట్టుబడులకు నగదు తోపాటు, ఎరువులను కూడా ప్రభుత్వమే అందించి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో టౌన్ సెక్రటరీ మిద్దె పోగు బాబురావు, సిహెచ్ లింగారెడ్డి, ఎం రామకోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు వినాయకచవితి శుభాకాంక్షలు

## ఎంపీ మాగుంట



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 6)**

విఘ్నాలకు- సకల దేవగణాలకు అధిపతి, అన్ని శుభకార్యాలలో తొలి పూజ అందుకొనే వినాయకస్వామి భాద్రపద మాసం చతుర్థి నాడు జన్మించినందున ఆ రోజును దేశ ప్రజలు వినాయకచవితిగా జరుపుకొంటారు. స్వాతంత్ర్య పోరాట సమయంలో ప్రజల్లో జాతీయ స్ఫూర్తిని పెంపొందించుటకు సామూహిక గణపతి ఉత్సవాలకు శ్రీకారం చుట్టడం జరిగింది. విఘ్నేశ్వరస్వామిని ప్రార్థించడం వలన ఎలాంటి ఆటంకాలు లేకుండా సకల కార్యసిద్ధి జరిగి మనకు ఆనందమయ జీవితం ప్రాప్తించవచ్చని ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి తెలిపారు. మట్టితో చేసిన విఘ్నేశ్వరస్వామిని 9 రోజులపాటు జిల్లా ప్రజలందరు ఇండ్లలోను సమూహికంగాను నిష్టతో పూజించి, ఈ పండుగను సాంప్రదాయబద్ధంగా జరుపుకోవాలని కోరుచూ ఎంపీ మాగుంట ప్రజలకు వినాయకచవితి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# ఉత్తమ ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామిని సత్కరించిన పొదిలి మండల విద్యాశాఖ, ఉపాధ్యాయులు





**(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 6)**

గురువారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రకాశం జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామిని పొదిలి మండలం విద్యాశాఖ అధికారి మామిళ్ళపల్లి శ్రీనివాసులు, ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి మామిల్లపల్లి శ్రీనివాసులు మాట్లాడుతూ దాసరి గురుస్వామి ఏ పాఠశాలలో పనిచేసిన ఆ పాఠశాల అన్ని విధాలుగా ఎంతో అభివృద్ధి చెందుతుందని అందుకే దాసరి గురుస్వామిని గుర్తించి జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయులు అవార్డుకు జిల్లా విద్యాశాఖ అధికారి సుభద్ర అవార్డుకు ఎంపిక చేసి గౌరవ కలెక్టర్ తమిమ్ అన్సరియా, జిల్లా విద్యాశాఖ అధికారి సుభద్ర జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ ఎమ్మెల్యే బూచపల్లి శివప్రసాద్ ఒంగోలు నగర మేయర్ గంగాధర్ సుజాత చేతుల మీదుగా అవార్డు అందించడం చాలా సంతోషకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు బాల వెంకటేశ్వర్లు, పాలడుగు వెంకటేశ్వర్లు , గోనె శ్రీనివాసులు, బాల కాశిరెడ్డి, వైఎస్సార్ టీచర్స్ ఫెడరేషన్ నాయకులు యోగి రెడ్డి, రామగోపాల్ రెడ్డి, రఘురాం రెడ్డి, పెద్దిరాజు, ఏపీటీఎఫ్ నాయకులు కోటేశ్వరరావు, ఉపాధ్యాయ సోదరీమణులు సుజాత, పద్మజ పాల్గొని సత్కరించారు.

## ప్రజలకు, పోలీసు సిబ్బందికి వినాయక చవితి శుభాకాంక్షలు

### ప్రకాశం ఎస్పీ ఏఆర్ దామోదర్

### వినాయక నిమజ్జనానలో పోలీస్ వారి నిబంధనలు పాటించాలి

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 6)**

వినాయక చవితి పర్వదినం పురస్కరించుకుని జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులకు, సిబ్బందికి, మీడియా మిత్రులకు ఎస్పీ ఏ ఆర్ దామోదర్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, మత సామరస్యం కొనసాగించాలని సూచించారు. జిల్లా ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని, అందరి జీవితాల్లో విఘ్నాలు తొలగిపోయి విజయాలు సిద్ధించాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరికి ఆ విఘ్నేశ్వరుడు క్షేమ, ధైర్య, ఆయురారోగ్యాలు, సకల సంపదలు ప్రసాదించాలని చేపట్టిన పనుల్లో ఎలాంటి విఘ్నాలు లేకుండా సజావుగా జరగాలని అభిలషించారు. జిల్లాలో వినాయక చవితి పందిళ్ళు, మండపాల ఏర్పాట్లలో ఉత్సవ కమిటీ వారు, పోలీసు వారి సూచనలు పాటించి ప్రశాంతమైన వాతావరణంలో గణేష్ ఉత్సవాలను జరుపుకోవాలని, ఎక్కడైనా ఏవైనా సంఘటనలు తలెత్తితే వెంటనే సంబంధిత స్థానిక పోలీసు అధికారులకు లేదా డయల్ 112, 100 ద్వారా సమాచారం ఇవ్వాలని జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## జాతీయస్థాయి జూనియర్ పురుషుల హాకీ పోటీలకు పెరుగు లింగయ్య



**(షణ్ముఖ వెలుగు, సంతనూతలపాడు, సెప్టెంబర్ 6)**

హాకీ ఇండియా ఆధ్వర్యంలో పంజాబ్ రాష్ట్రంలోని జలంధర్‌లో ఈ నెల 9వ తేదీ నుండి 19వ తేదీ వరకు జరుగు 14వ జాతీయ స్థాయి జూనియర్ పురుషుల హాకీ టోర్నమెంట్ లో పాల్గొనే హాకీ ఆంధ్ర ప్రదేశ్ జట్టుకు మైనంపాడు హాకీ క్లబ్ క్రీడాకారుడు పెరుగు లింగయ్య ఎంపికయ్యారని తిరుమలశెట్టి రవికుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపిక పట్ల ప్రకాశం జిల్లా హాకీ అసోసియేషన్ కార్యదర్శి సుందరరామిరెడ్డి, హాకీ క్లబ్ మైనంపాడు అధ్యక్షులు గొడుగు కాలేశా, ఉప్పుటూరి మారుతి, ఆకుల బ్రహ్మయ్య, వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు సంతోషం వ్యక్తం చేశారు.

## నేత్రదాన ప్రతిజ్ఞ పత్రం అందజేసిన డాక్టర్ మొర్రి పిచ్చయ్య



**(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, సెప్టెంబర్ 6)**

మండలంలోని పొదిలికొండపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న డాక్టర్ మొర్రి పిచ్చయ్య జాతీయ నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా నేత్రదాన ప్రతిజ్ఞ పత్రమును ఆరోగ్య శాఖ సిబ్బంది బిజ్జం సుదర్శన్ రెడ్డికి శుక్రవారం అందజేశారు. నేత్రదాన దాత పిచ్చయ్య మాట్లాడుతూ నేత్రదానం చేసిన వ్యక్తి మరణించిన 6 గంటల్లోపు నేత్రాలను తీయవలసి ఉంటుందన్నారు. మరణం అనంతరం నేత్రాలను దానం చేయడం ద్వారా మనిషి చనిపోయిన అతని కళ్ళు మరొకరికి కంటిచూపును ఇవ్వగలవనే తృప్తి ఉంటుం దన్నారు. అందువల్ల ఎక్కువమంది నేత్రదాన ప్రతిజ్ఞ పత్రములను ఆరోగ్యశాఖ సిబ్బందికి రాసి ఇవ్వగలరని ఆశించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం.రామసుబ్బారెడ్డి,ఆరోగ్య శాఖ సిబ్బంది, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## వినాయక చవితి పండగ శుభాకాంక్షలు

### ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 6)**

ఒంగోలు ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన రావు జిల్లా ప్రజలకు వినాయక చవితి పండగ శుభాకాంక్షలు తెలిపారు. వినాయక చవితి పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. తలపెట్టిన ప్రతి కార్యం ఆ గణనాధుని ఆశీస్సులతో విజయం సిద్దించాలని, విఘ్నాలు కలగకుండా కాపాడాలని ఆ వినాయకుడిని ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలిపారు. గణనాధుని ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని కోరుకుంటూ వినాయక చవితి పండగ సంతోషంగా జరుపుకోవాలని దామచర్ల జనార్ధన రావు ఒక ప్రకటనలో తెలిపారు.

# క్యాన్సర్ లక్షణాలను గుర్తించిన వారికి త్వరగా నిర్ధారణ పరీక్షలు చేయండి

### తిరుపతి ఎంపీ గురుమూర్తి

**(షణ్ముఖ వెలుగు, తిరుపతి, సెప్టెంబర్ 6)**

తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి నేడు జరిగిన చిత్తూరు జిల్లా జడ్పీ సాధారణ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్నారు. ఇందులో భాగంగా వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించి తిరుపతి జిల్లా పరిధిలో క్యాన్సర్ స్క్రీనింగ్ గురించి వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు పలు ప్రశ్నలు సంధించారు. వైద్య ఆరోగ్య శాఖ వారు ఇచ్చిన లెక్కల ప్రకారం 77,717 మందికి క్యాన్సర్ స్క్రీనింగ్ చేశామని 190 మందికి క్యాన్సర్ నిర్ధారణ అయిందని వారు జెడ్పీ సమావేశంలో ఇచ్చిన డ్యాకుమెంటులో పొందుపరిచారు. కాగా ఈ సమావేశంలో ఎంపీ గురుమూర్తి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని గత ప్రభుత్వ హయాంలో దేశంలోనే మొట్ట మొదటగా మన రాష్ట్రంలో తిరుపతి జిల్లాలో రెండు పింక్ బస్సులలో క్యాన్సర్ స్క్రీనింగ్ ల్యాబ్‌లు ఎర్పాటు చేయబడిందని, వీటి ద్వారా ఆయా ప్రాంతాలలో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నారని ఆయన అన్నారు. అల్ట్రా సౌండ్, ల్యాబ్ టెస్ట్ వంటి పరీక్షలు స్విమ్స్ తో అనుసంధానం చేయబడిందన్నారు. 19 ప్రైమరీ హెల్త్ సెంటర్ల పరిధిలో 2,70,234 మంది ఉండగా ఎం.ఎల్.హెచ్.పి ల ద్వారా 1,76,776 మందిని సర్వే చేసారని, అందులో 78,847 మందికి క్యాన్సర్ పాజిటివ్ లక్షణాలు ఉన్నాయని గుర్తించడం జరిగిందన్నారు. ఇందులో క్యాన్సర్ నిర్ధారణకు "పింక్ బస్సు" వద్దకు తీసుకు రాబడిన వారు 8053 అని , అందులో 929 మందికి క్యాన్సర్ ఉందని నిర్ధారణ అయిందని అన్నారు. కానీ "పింక్ బస్సు" వద్దకు నిర్ధారణ పరీక్షలకు తీసుకు రావలసిన వారు సుమారు 70 వేల మంది ఉన్నారని వారిని "పింక్ బస్సు" వద్ద స్క్రీనింగ్ చేసినట్లుయితే మొదటి దశలోనే క్యాన్సర్ గుర్తించి చికిత్స అందించడం వలన క్యాన్సర్ బారిన పడ్డ వారిని కాపాడవచ్చని ఎంపీ గురమూర్తి అన్నారు. క్యాన్సర్ నిర్ధారణ అయిన 929 మందిలో స్విమ్స్ హాస్పిటల్‌లో రకరకాల క్యాన్సర్ తో 250 మంది చికిత్స పొందుతు న్నారని అన్నారు. ఎందుకు అధికారులతో సమన్వయం చేసుకొని సరైన డేటాని పొందు పరచడం లేదని అధికారులని నిలదీశారు. ప్రాథమిక స్థాయిలో క్యాన్సర్ లక్షణాలను గుర్తింపబడిన అందరికి క్యాన్సర్ స్క్రీనింగ్ చేయడంలో ఎందుకు జాప్యం వహిస్తున్నారని ప్రశ్నించారు. అలాగే క్యాన్సర్ నిర్ధారణ అయిన వారికి ప్రతి ఒక్కరికి చికిత్స అందేలా చేయాలని వారిని కోరారు. క్యాన్సర్ వలన దేశంలో ప్రతి యేటా 9,16,000 వేల మంది మరణిస్తున్నారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.



## వరద బాధితులకు పెద్ద ఎత్తున ఆహార పొట్లాల పంపిణీ

### కలెక్టర్ తమీమ్ అన్సారియా











**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 6)**

విజయవాడ వరద బాధితుల సహాయార్థం దాతల సహకారంతో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఆదేశాలతో వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లా నుంచి పెద్ద ఎత్తున ఆహార పాకెట్స్, వాటర్ బాటిల్స్, క్యాండిల్స్, అగ్గిపెట్టెలను శుక్రవారం విజయవాడకు పంపించారు. సుమారు లక్ష ఆహార ప్యాకెట్స్‌ను పంపడం జరిగింది. విజయవాడ నగరంలో సహాయక కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రకాశం జిల్లాకు చెందిన రెవెన్యూ, ఇతర శాఖ సిబ్బంది ఆధ్వర్యంలో ఆహార ప్యాకెట్స్‌ను విజయవాడలో వరద బాధితులకు పంపిణీ చేయడం జరుగుతుంది.







## విజయవాడ వరద బాధితులకు సిపిఐ ఒంగోలు నగర సమితి ద్వారా రూ.60 వేలు విరాళం





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 6)**

భారత కమ్యూనిస్టు పార్టీరాష్ట్రా పిలుపుమేరకు విజయవాడ ముంపు, వరద బాధితుల సహాయార్థం ఒంగోలు నగర సమితి ఆధ్వర్యంలో రెండు రోజులపాటు 60వేల రూపాయలు విరాళాలు సేకరించి భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర వరద బాధితుల సహాయనిధికి అందజేయడం జరుగుతుందని సిపిఐ ఒంగోలు నగర సమితి కార్యదర్శి పివిఆర్ చౌదరి తెలిపారు. శుక్రవారం మల్లయ్య లింగం భవనంలో పత్రికా విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడ నగరం అల్లకల్లోలమై మునిగిపోయి ధనికులు పేదలనే తేడా లేకుండా ఆడ మగ ఇల్లు, వాకిలి గొడ్డు గోదా వరదకు కొట్టుకుపోయి కట్టుకున్న బట్టలతో నిరాశ్రయులైన ప్రజలకు మానవతా దృక్పథంతో ఆదుకోవాలన్నారు. ప్రజలు మంచిగా స్పందించారని ఇలాంటి ఆపత్కాలంలో ప్రతి మనిషి తమకు తోచిన సహాయం అందజేసారన్నారు. ఏది ఏమైనా ప్రధానంగా బుడమేరు ఉప్పొంగడం గాని ఆక్రమణలు చేయటం వల్ల భవిష్యత్తులో కూడా విజయవాడకు ముంపు పొంచి ఉందని అన్నారు. మనం ఇచ్చే ఉడతా భక్తి సాయంగా మరి అంతగా సాయం చేయాలని కోరారు. ఈ నిధి సేకరణలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు శ్రీరామ్ శ్రీనివాసరావు, ఇన్సాఫ్ నాయకులు సలార్. సీనియర్ నాయకులు యు.ప్రకాష్ రావు, బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కే అంజయ్య , కారుమూడీ నాగేశ్వరరావు, పి వి కృష్ణారావు, పాటికొండ సిద్దయ్య, రామినేని శివనాగేశ్వరావు, ఎస్‌డి సర్దార్, బూదూరి హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండపాలు ఏర్పాటు చేసేవారు నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

### మాచర్ల రూరల్ సీఐ



**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, సెప్టెంబర్ 6)**

మాచర్ల నియోజకవర్గంలోని వినాయక చవితి పండుగ సందర్భంగా మాచర్ల రూరల్ సీఐ వినాయక మండపాలు ఏర్పాటు చేసేవారికి కొన్ని సూచనలు చేశారు. మొదట వినాయక విగ్రహం ఏర్పాటు చేసేవారు కమిటీ లో ఫాం. కావాలని, కమిటీ వారు తప్పకుండా పోలీసు వారి అనుమతి తీసుకోవాలని అన్నారు. అనుమతి తీసుకొని ఏ రోజు, ఎక్కడ నిమజ్జనం, దాని రూట్ మ్యాప్, తేదీ, సమయం తప్పని సరిగా పోలీసు. వారికి తెలియపరచాలన్నారు. రాజకీయ పార్టీల ప్రసంగాలు, పాటలు,డీజేలు, డాన్స్‌లు గానీ చేయకూడదు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎటువంటి విఘాతం లేకుండా పండుగను ఆనందంగా జరుపుకోవాలని, వృద్ధులు, చదువుకొనే పిల్లలు ఉంటారు. కాబట్టి పూజా కార్యక్రమాలు ఉదయం 7గం.ల నుండి 10గం.ల లోపు క్లోజ్ చేసుకోవాలన్నారు. రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే కమిటీ వారి పై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని రూరల్ సీఐ అన్నారు. అవసరమైతే వారిపై రౌడీ షీట్ ఓపెన్ చేస్తామని చెప్పారు. కమిటీ వారు ఎలాంటి కార్యక్రమాలు చేసుకోవాలన్న ముందస్తుగా పోలీసు వారి అనుమతి తీసుకోవాలని మాచర్ల రూరల్ సీఐ తెలిపారు.

## శ్రీ నెమలిగుండ్ల ఆలయంలో నేడు అన్నదానానికి బ్రేక్

**(షణ్ముఖ వెలుగు, రాచర్ల, సెప్టెంబర్ 6)**

మండలంలోని జేపీ చెరువు అటవీ ప్రాంతంలో వెలసి ఉన్న శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి దేవస్థానంలో ఉన్న శ్రీకృష్ణ దేవరాయ కాపు బలిజ సత్రంలో శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం లేదని సత్ర నిర్వాహకులు కన్నసాని గోపాల్ రావు తోట, చంద్రయ్యలు తెలిపారు. తుఫాను, అధిక వర్షాల కారణంగా శనివారం సత్రాన్ని మూసివేస్తున్నట్లు వారు తెలిపారు. ప్రతి శనివారం ప్రత్యేక పూజలు సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఈ శనివారం తుఫాను కారణంగా కార్యక్రమాన్ని నిర్వహించడం లేదని వారు తెలిపారు. భక్తులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

# మహావందనం కార్యక్రమంలో మార్కాపురం




## జనసేన ఇన్‌ఛార్జి ఇమ్మడి కాశీనాథ్

**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, సెప్టెంబర్ 6)**

మార్కాపురం పట్టణం నందు గత నెల ఆగస్టు 15న స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్‌లోని విద్యార్థులలో దేశభక్తిని పెంపొందించేందుకు మహా న్యూస్ ఎండి. మారెళ్ళ వంశీ మహా వందనం అనే వినూత్న కార్యక్రమం చేపట్టారు. అందులో భాగంగా మహా వందనం కార్యక్రమంలో పలు పాఠశాలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు దేశభక్తిని పెంపొందించే విధంగా ఒక్క నిమిషం మాట ద్వారా, పాట ద్వారా, ఒక నిమిషం వీడియోను మహా న్యూస్‌కు పంపారు. వీరందరికీ మహా న్యూస్ ఆధ్వర్యంలో మహావందనం కార్యక్రమంలో పాల్గొన్న జిఎంఆర్ హైస్కూల్ విద్యార్థిని విద్యార్థులకు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రశంస పత్రాలను జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జి ఇమ్మడి కాశీనాథ్ అందజేశారు. ఈ సందర్భంగా ఇమ్మడి కాశీనాథ్ మాట్లాడుతూ మహా న్యూస్ ఎండీ మారేళ్ల వంశీ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ మహా వందనం కార్యక్రమం అభినందనీయమని ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ఉన్న దేశభక్తిని చాటి చెప్పేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందని, అంతేగాక వారిలో ఉన్న దేశభక్తికి సంబంధించిన విషయాలను వెలికితీయడమే గాక వారు భవిష్యత్తులో అభివృద్ధి చెందడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని, ఈ వినూత్న కార్యక్రమం చేపట్టిన మహా న్యూస్‌కు, ఎండీ మారేళ్ళ వంశీకి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసరావు, జనసేన నాయకులు విజయరావు నరసింహారావు, జిఎంఆర్ హై స్కూల్ కరస్పాండెంట్ గొట్టం మల్లికార్జునరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోవాలి

## సిఐ ఖాజా వలి

**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్ 6)**




లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని కనిగిరి పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్ కె ఖాజావలి శుక్రవారం అన్నారు. సెప్టెంబర్ 14వ తేదిన కనిగిరి కోర్టు నందు కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్,న్యాయమూర్తి కె. భరత్ చంద్ర నేతృత్వంలో లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు. పలు రకాల పాత కేసులను పరిష్కరించుకొనేందుకు ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. పట్టణ,గ్రామీణ ప్రాంతాల ప్రజలు వివిధ ఘర్షణల్లో కేసులు నమోదు చేసుకున్నవి, ఇంతవరకు పరిష్కారం కాని ఇతర కేసులను సైతం రాజీ చేసుకునేందుకు ఇదో మంచి అవకాశమన్నారు. ఎవరూ ప్రతీకారాలకు పోకుండా సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలని సూచించారు. స్నేహభావంతో మెలగడానికి ఈ అదాలత్ ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ లోకదాలత్ లో రాజీ చేసుకుని, కేసును పూర్తిగా క్లోజ్ చేసుకునే అవకాశం ఉందని స్పష్టం చేశారు. దీనికోసం ఫిర్యాదుదారుడు, నేరస్తుడు ఇద్దరూ తమ యొక్క ఆధార్ కార్డులని తీసుకుని పోలీసు స్టేషన్‌కి రావాల్సిందిగా కోరారు.కార్యక్రమంలో ఎస్.ఐ త్యాగరాజు,పోలీస్ హెూమ్ గార్డ్ రమణయ్య,పారా లీగల్ వాలంటీర్లు గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు, జి ఎస్ అండ్ జి డి కె ఫౌండేషన్ చైర్మన్ గంధం శ్యామెల్ గెర్షోమ్, జి ఎస్ అండ్ జి డి కె ఫౌండేషన్ కోఆర్డినేటర్ నవ కుమార్ పాల్గొన్నారు.

# వినాయక చవితి శుభాకాంక్షలు

## మాజీ ఎంపీ ఆదాల

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 6)



నెల్లూరు జిల్లా, రూరల్ నియోజకవర్గం ప్రజలకు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు పవిత్రమైన వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని నెల్లూరు రూరల్ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు సుఖశాంతులతో, అష్టైశ్వర్యాలతో, సంపూర్ణ ఆయురారోగ్యాలతో జీవించాలని ఆదిదేవుడు శ్రీ విఘ్నేశ్వరస్వామిని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని రూరల్ వైసీపీ ఇన్చార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. అదేవిధంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి ప్రజల పక్షాన పోరాడే అధిక శక్తిని ఇవ్వాలని, 2029 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి అఖండ విజయం సాధించాలని ఆదిదేవుడైన శ్రీ శ్రీ విఘ్నేశ్వరుడును ప్రార్థిస్తున్నానని మాజీ ఎంపీ ఆదాల ప్రకటనలో తెలిపారు.

# కాచి చల్లార్చిన నీటిని తాగాలి



**(షణ్ముఖ వెలుగు పెద్దదోర్నాల, సెప్టెంబర్ 6)**

చింతల ప్రాథమిక ఆరోగ్య కేంద్రము వైద్యాధికారి డాక్టర్ యం యగ్నిక్ ఆధ్వర్యంలో పెద్ద దోర్నాల అపార్ట్మెంట్ పరిసర ప్రాంతాలలో నీరు నిలువ ఉన్న ప్రాంతాల్లో దోమల లార్వా వృద్ధి చెందకుండా ఆయిల్ బాల్స్, అబెట్ ఆయిల్‌ను వేశారు. ఈ సదర్భంగా వైద్యాధికారి వాతావరణం మార్పు వలన అంటూ వ్యాధులు పెరిగే అవకాశం ఉందన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,కాచి చల్లార్చిన నీటిని తాగాలని, దోమలు కుట్టకుండా దోమ తెరలు వాడాలని, ఇంటి పరిసరాల్లో నీరు నిలువ లేకుండా చూసుకోవాలని, జ్వరము ఉన్నచో ప్రభుత్వ ఆరోగ్య కేంద్రముకు వెళ్లి రక్త పరీక్షలు చేయించుకొని డాక్టర్ సలహా మేరకు మందులు వాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.హెచ్.యన్ పి సూర్య కుమారి, సబ్ యూనిట్ ఆఫీసర్ సి.హెచ్.రమేష్ బాబు, యంయల్‌హెచ్‌పి యన్ సౌజన్య, హెల్త్ అసిస్టెంట్ ఏ భరత్ భూషణ్, ఏ కే నాగలక్ష్మి, ఆశా కార్యకర్తలు వై. రాణీ, పి రానెమ్మ, కేపి బాలనాగమ్మ, కే ప్రావిన్యలు పాల్గొన్నారు.

# నెమలిగుండ్ల రంగనాయక స్వామి భక్తులకు నేడు ఆలయ దర్శనం నిలిపివేత



**(షణ్ముఖ వెలుగు, రాచర్ల, సెప్టెంబర్6):**

నల్లమల అటవీ ప్రాంతంలో వర్షములు అధికముగా కురుస్తున్నందున, శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి వారి దేవస్థానం వద్దగల నెమలిగుండం వద్ద నీటి ఉధృతి అధికంగా ఉంది. శుక్రవారం పోలీస్ డిపార్ట్మెంట్ కు సంబంధించి రాచర్ల ఎస్సై, ఫారెస్ట్ డిపార్ట్మెంట్‌కు సంబంధించి తురిమెళ్ళ డిప్యూటీ రేంజర్, రెవెన్యూ డిపార్ట్మెంటుకు సంబంధించి విఆర్ఓ, దేవస్థానం కార్యనిర్వహణాధికారి, జూనియర్ అసిస్టెంట్, అర్చక స్వాములు ప్రస్తుత పరిస్థితిని పరిశీలించిన పిదప నీటి ఉధృతిని దృష్టిలో ఉంచుకొని భక్తుల యొక్క భద్రత దృష్ట్యా తేదీ 7.9. 2024 శనివారం రోజున శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి వారి దర్శనం నిలిపి వేయుటకు నిర్ణయిం చడమైనది. భక్తులు సదరు విషయాన్ని గమనించి శ్రీ స్వామి వారి దర్శనమునకు వచ్చు భక్తులు వాయిదా వేసుకోనవలసినదిగా రాచర్ల పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ పి. కోటేశ్వరరావు, దేవస్థాన కార్యనిర్వహణాధికారి బి రమేష్ కోరారు.

# పట్టణానికి 5 కి.మీ దూరంలో పందులు ఉంచాలి

## కమిషనర్ కె వెంకటేశ్వరరావు సూచన

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 6)**



ప్రస్తుతం వర్షాకాలం వచ్చిందని, పందుల పెంపకం వలన, విచ్చలవిడిగా పుర నివాసముల మధ్యలో సంచరించి దుర్గంధం వెదజల్లుతున్నాయని, నగరప్రజల ఆరోగ్యమునకు అంతరాయము కలిగే పరిస్థితిని ఏర్పరుస్తున్నాయని, దీని ద్వారా నగర నివాసులకు ఫ్లూ వ్యాధి, మెదడు వాపు వ్యాధి, లెప్టోస్పిరోసిస్, టాక్సోస్మోసిస్, బ్రూసెల్లోసిస్, తులరేమియా, ట్రైకినెలోసిస్, స్వైన్ ఇన్ఫ్లుఎంజా, సాల్మొనెల్లా, హెపటైటీస్ , వ్యాధికారక ఇ. కోలి లాంటి భయంకరవ్యాధులు ప్రబలేందుకు అవకాశం ఉన్నందున ముందు జాగ్రత్త చర్యలో భాగంగా పందులను పట్టణ నివాస ప్రాంతములకు 5 కిలో మీటర్ల దూరప్రాంతంలో పందులకు దొడ్డులను ఏర్పాటు చేసుకుని ఉంచాలన్నారు. ఆహారమును అందించే వసతి ఏర్పాటు చేసుకోవాలన్నారు. లేని పక్షమున మీపై చట్టపరిధికి లోబడి చర్యలు తీసుకొనబడునని హెచ్చరించారు. నగరప్రాంతంలో ఆవులు, బర్రెలు, దూడల పెంపకదారులకు తెలిపారు. ఏమనగా, నగర పరిధిలో మీ యొక్క పశువులను విచ్చల విడిగా వదిలి, వాహనముల రాకపోకలకు అంతరాయం కలిగి ప్రమాదములు కలుగుటకు అవకాశం కలిగించుచున్నారన్నారు. పశువులు పుర వీధులలో విచ్చలవిడిగా తిరిగి అశుభ్రత కలిగిస్తున్నాయన్నారు. పశువులను వెంటనే వారి స్వస్థలములో పశువులశాలను ఏర్పాటు చేసుకొని పెంపకం చేసుకోవాలన్నారు. లేనిచో చట్ట పరిధికి లోబడి మీ పశువులను బందెల దొడ్డి యందు నిర్బంధించి అపరాధ రుసుము విధించబడునని తెలిపారు. పైన సూచించిన విధముగా చర్యలను తీసుకొని రాత పూర్వకముగా కమీషనరు వారికి సమర్పించి, నగర ప్రజల యొక్క ఆరోగ్యాన్ని కాపాడుటకు నగర అధికారులకు సహకరించాలని పందుల యజమానులకు, పశువుల యజమానులకు సూచించారు.

# 15లోపు ఈ పంట చేయించుకోవాలి

## ఏఓ వెంకటేష్



**(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, సెప్టెంబర్ 6)**

మండలంలో సాగు చేసిన పంట పైర్లను ప్రతి యొక్క రైతు ఈ -పంట నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి సి. హెచ్. వెంకటేష్ రైతులకు సూచించారు. శుక్రవారం మండలంలోని కెల్లంపల్లి, అగ్రహారం గ్రామాలల్లో సాగు చేసిన పంట పైర్లను ఈ పంట నమోదు చేస్తున్న వ్యవసాయ సిబ్బందిని క్షేత్రస్థాయిలో వ్యవసాయ అధికారి పరిశీలించారు.ఈ సందర్భంగా ఏ వో మాట్లాడుతూ ఈ నెల 15 వ తేదీ లోపు ప్రతి రైతు సాగుచేసిన పంటలను నమోదు చేయించుకోవాలని సూచించారు. అనంతరం కంది, సజ్జ పంటలను పరిశీలించి రైతులకు సస్యరక్షణ చర్యలపై పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు వి. వెంకట రామిరెడ్డి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# జాతీయ నేత్రదాన వక్షోత్సవాలు అవగాహన సదస్సు




**(షణ్ముఖ వెలుగు, పెద్దదోర్నాల, సెప్టెంబర్ 6)**

మండలంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు జాతీయ నేత్రదాన వక్షోత్సవాలు అవగాహన కార్యక్రమంను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వి నాగమహేశ్వరి మాట్లాడుతూ నేత్రదానం కర్నియదానం చేయటం ద్వారా ఇద్దరికీ కంటిచూపు ప్రసాదించవచ్చు. ఎవరైనా నేత్రదానం చేయవచ్చు. అదృష్టవశాత్తు పోగొట్టుకున్న కంటి చూపును చికిత్స ద్వారా తిరిగి పొందవచ్చును అని, మనిషి మరణించిన 6 గంటల్లోపు నేత్రాలను తీయవలసి ఉంటుంది అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ వి నాగమహేశ్వరి, డాక్టర్ టి వైద్య సంజీవ్, డాక్టర్ కళా సంధ్య, ఆప్తమాలిక్, అసిస్టెంట్ కవిత, హెడ్ నర్సు ఎలిజబెత్, ఆరోగ్య మిత్రులు మందగిరి చంద్రశేఖర్, సంగటి మణికుమార్, స్టాఫ్ నర్సులు,హాస్పటల్ సిబ్బందులు, తదితరులు పాల్గొన్నారు.

# మార్కాపురం సీఐగా సుబ్బారావు బాధ్యతలు




**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, సెప్టెంబర్ 6)**

మార్కాపురం సర్కిల్ నూతన సీఐగా పి సుబ్బారావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఒంగోలులో ఎస్పీ ఏఆర్ దామోదర్ను కలిసిన అనంతరం ఆయన మార్కాపురం వచ్చారు. ఇప్పటిదాకా పనిచేసిన సీఐ ఆవుల వెంకటేశ్వర్లు వీఆర్‌కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా నూతన సీఐ మాట్లాడుతూ మార్కాపురం పట్టణంతో పాటు మండలంలోని గ్రామాల్లో ఎప్పటికప్పుడు దృష్టి సారిస్తామన్నారు. ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. గతంలో ఇక్కడ ఎస్సైగా పని చేసిన అనుభవం ఉందన్నారు. అనంతరం మార్కాపురం సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా సుబ్బారావు శుక్రవారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. సుబ్బారావు గతంలో మార్కాపురం పట్టణ ఎస్ఐగా పని చేశారు. నూతన సీఐ సుబ్బారావును సర్కిల్ పరిధిలోని ఎస్ఐలు మర్యాదపూర్వకంగా కలసి అభినందనలు తెలిపారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL 16448. e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# మట్టి గణపతిని పూజించండి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 6)

ఆపదలో ఉన్న వరద బాధితులకు ఆరు కోట్ల రూపాయలు సహాయం చేసి వారికి దన్నుగా నిలిచిన పవన్ కళ్యాణ్‌ని విమర్శిస్తూ శవరాజకీయం చేసే వైసిపి నాయకులకు వారిపేరు ఉచ్చరించే అర్హత లేదని జనసేన పార్టీ జిల్లా నాయకులు గునుకుల కిషోర్ తెలిపారు. కోవూరు బజార్ సెంటర్లో నాయకులు జనసేన నాయకులు నక్కల శివకృష్ణ ఆధ్వర్యంలో వినాయక చవితిని పురస్కరించుకొని మట్టి వినాయక ప్రతిమలను వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్ గారు, జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్,మల్లికార్జున యాదవ్‌గా విచ్చేశారు. గునుకుల కిషోర్

## పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కండి అందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు



మాట్లాడుతూ రేపు వినాయక చవితిని పురస్కరించుకొని మట్టి బొమ్మల వితరణ చేసి పర్యావరణ పరిరక్షణ సిద్ధాంతాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు చక్కటి కార్యక్రమం రూపొందించినందుకు శివకృష్ణకి అభినందనలు తెలిపారు. నక్కల శివకృష్ణ సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తున్నప్పటికీ జనసేన జిల్లా ఐటీ కోఆర్డినేటర్ గా పార్టీకి ఎంతో సేవలు చేస్తూ పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు ముఖ్య భూమిక పోషిస్తున్నారు. ఆపదలో ఉన్న వరద బాధితులకు ఆరు కోట్ల రూపాయలు సహాయం చేసి వారికి దన్నుగా నిలిచిన పవన్ కళ్యాణ్ గారు గురించి మాట్లాడే అర్హత కూడా వైసిపి నాయకులకు లేదన్నారు. ఇంట్లో కూర్చొని ఒక రూపాయి కూడా బయటికి తీయకుండా వైసిపీ నాయకుల విమర్శలు శవరాజకీయం మానుకోవాలన్నారు. పౌర సరఫరా శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ గారు యుద్ధ ప్రాతిపదికన ప్రజలందరికీ కూడా నిత్యవసరాలు అందించే పనిలో నిమగ్నమై ఉన్నారన్నారు. వరదల వల్ల తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న బాధితులను అన్ని విధాల ఆదుకోవాలని ప్రతి ఒక్కరిని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వారి తో పాటు జనసేన మండల ప్రెసిడెంట్ అల్తాఫ్,దిలీప్ ఇతరు జనసేన నాయకులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు రెండు లక్షల వాటర్ బాటిళ్ల సాయం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 6)

విజయవాడ నందు వరదలు కారణంగా ఇబ్బంది పడుతున్న విజయవాడ ప్రజలు కోసం ఒంగోలు నగర కార్పొరేటర్ చెన్నుపాటి వేణు , వారి స్నేహితులు ఒంగోలు నుంచి రెండు లక్షలు విలువ గల వాటర్ బాటిల్స్, బిస్కెట్ పాకెట్స్ , దుప్పట్లు ఒక్కలారిలో పార్టీ కార్యాలయం నందు జెండా ఊపి నియోజకవర్గ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు విజయవాడకు పంపడం జరిగింది. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ రాష్ట్రంలో భారీ ఎత్తున సంభవించిన వరదల వల్ల ఎదుర్కొంటున్న సమస్యలు తనకు ఎంతో బాధకు గురి చేశాయని ,బాధితులకు ప్రభుత్వం అందిస్తున్న సాయంలో చెన్నూపాటి వేణు మరియు వారి మిత్రులు తనవంతు సహాయంగా భాగస్వామి అయ్యేందుకు ఈ సహాయం చేయడం మంచి శుభసూచకం అని తెలిపారు. ఇలాంటి విపత్తు సమయంలో అందరూ ముందుకొచ్చి సహాయం చేయాలి అన్ని కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో చెన్నూపాటి వేణు, పెళ్లప్రోలు బ్రహ్మానందం, కామేపల్లి శ్రీనివాసరావు, కొఠారి నాగేశ్వరావు, బండారు మదన్, బాబురావు, పప్పు శ్రీనివాసరావు నాయకులు, మహిళా నాయకులు, టీడీపీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## వెదుల చెరువులో విజయోత్సవ దండోరా జెండా సిద్ధం చేస్తున్న గ్రామస్తులు

(షణ్ముఖ వెలుగు, వెలిగండ్ల, సెప్టెంబర్ 6)

కనిగిరి నియోజకవర్గంలోని వెలిగండ్ల మండలంలో వెదుళ్ళ చెరువు గ్రామం కనిగిరి ఎమ్మార్పీఎస్ కోఇంచార్జ్ జేపీ రాజ్ మాదిగ స్వగ్రామంలో కనిగిరి నియోజకవర్గ ఎంఆర్పిఎస్ ఇంచార్జ్ నాయకులు రావినూతల కోటయ్య మాదిగ వారి అత్తగారి ఊరు గనుక 07/09/2024 శనివారం ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రాష్ట్ర నాయకులు మా స్వగృహములకు రాబోతున్నారు. కావున వారి రాకల స్వాగతిస్తూ మా గ్రామంలో దండోరా విజయోత్సవ జరుపుకోవడానికి ఎమ్మార్పీఎస్ జెండాను ఎగుర వేస్తున్నాము కనుక నియోజకవర్గంలోని ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొనాలని ఆశిస్తూ ఈ జెండాకు సహకరించిన మా ఊరి గ్రామస్తులు పెద్దలకు అందరికీ మందకృష్ణ మాదిగ తరఫున సామాజిక ఉద్యమ నమస్కారాలు తెలియజేసుకుంటూ మీ జేపీ రాజు మాదిగ తెలిపారు.

## నీటి సంరక్షణ పై అవగాహన కార్యక్రమం

(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్ 6)



సమగ్రశిక్ష అదనపు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్,జిల్లా విద్యాధికారి డి.సుభద్ర ఆదేశాల మేరకు సెప్టెంబర్ 1 నుండి 15 తేది వరకు జరుగుతున్న స్వచ్ఛతా పఖ్వాడా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కనిగిరి పట్టణం లోని ప్రభుత్వ పాఠశాలలో సమగ్రశిక్ష, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నీటి సంరక్షణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో పి సి పల్లి మండలం విద్యాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంజీవ్, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు మాట్లాడుతూ తాగడం, వంట చేయడం, స్నానం చేయడం, కడగడం,వ్యవసాయం వంటి ప్రతి పనిలో నీరు అవసరం కాబట్టి నీరు భూమిపై అత్యంత ఆవశ్యకమైన వనరని తెలిపారు.మనం నీటిని పొదుపు చేయాలి మరియు దానిని కలుషితం చేయకూడదని తద్వారా ఇది భవిష్యత్తు తరాలకు కూడా అందుబాటులో ఉంటుందని తెలిపారు.మనం ఎక్కువగా చెట్లు మరియు మొక్కలు నాటడం ప్రారంభించాలని,వర్షపు నీటి సంరక్షణను తప్పనిసరి చేయాలని,తద్వారా మనం కూడా వర్షం నుండి ప్రయోజనం పొందవచ్చునని, ఇంకా మనం పళ్ళు తోముకునేటప్పుడు లేదా పాత్రలు కడుక్కున్నప్పుడు కుళాయిని ఆఫ్ చేయడం ద్వారా కూడా నీటిని ఆదా చేసుకోవచ్చునని నీటి పొదుపుకు రోజువారీ తీసుకోవాల్సిన చర్యలపై విద్యార్థులకు అవగాహన కలిగించారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్‌ను కలసిన హ్యూమన్ రైట్స్, యాంటీ కరప్షన్ అసోసియేషన్ నాయకులు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 6)

మానవ హక్కులు, అవినీతి నిరోధక సంఘం జాతీయ అధ్యక్షులు గుండారెడ్డి మల్లికార్జునరెడ్డి, సౌత్ ఇండియా కో -ఆర్డినేటర్ దేవానంద నాయుడు ఆదేశాల మేరకు ప్రకాశం జిల్లా పొదిలి నగర పంచాయతీ నూతన కమిషనర్ పూసలపాటి శ్రీనివాసరావును మార్కాపురం నియోజకవర్గం హ్యూమన్ రైట్స్, యాంటీ కరప్షన్ చైర్మన్ గౌడిపేరు కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో పొదిలి మండలం సభ్యులు మంగళ నవీన్ కుమార్, మహిళా విభాగం సభ్యురాలు ఎర్రంపల్లి కిరణ్మయి, సముద్రాల మధుకుమార్, నేలపాటి బాలస్వామి మర్యాద పూర్వకంగా కలసి శాలువా పూలమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిషనర్ పూసలపాటి శ్రీనివాసరావుతో మాట్లాడుతూ పొదిలి పరిధిలో ఉన్న డ్రైనేజీ, మంచి నీటి సౌకర్యం గురించి, ఇంకా పలు ప్రధాన సమస్యల గురించి వివరించి, వాటిని పరిష్కరిం చాలని కోరాగా సానుకూలంగా స్పందించిన కమిషనర్ శ్రీనివాసరావు పై సమస్యలను ఖచ్చితంగా పరిష్కరిస్తామని తెలిపారు.

## వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్ధన్



(షణ్ముఖ వెలుగు, పామూరు, సెప్టెంబర్ 6)

టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్ధన్ కనిగిరి, కందుకూరు నియోజకవర్గ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరూ మట్టి ప్రతిమలను పూజించాలని ప్రకృతిని రక్షించి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. మట్టి ప్రతిమలను పూజించి నవరాత్రి అనంతరం వాటిని చెరువులు కుంటలు నదుల్లో పూజ పత్రికలతో పాటు కలపడం వలన జలాలు శుద్ధి అవుతాయని ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో తయారు చేసిన పెద్ద పెద్ద విగ్రహాలను జలవనరులలో కలిపితే నీటి కాలుష్యం ఏర్పడుతుందని అన్నారు. మండలంలోని ప్రతి ఒక్క కుటుంబం వినాయక చవితి పండుగను ఆనందంగా ఆహ్లాదంగా జరుపుకోవాలని కోటపాటి జనార్ధన్ ఆకాంక్షించారు.

## నూతన సిఐ ను కలసిన సామాజిక సేవా కార్యకర్తలు



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్ 6)

కనిగిరి డివిజన్ కేంద్రంలోని పోలీస్ స్టేషన్ కార్యాలయానికి బదిలీపై విచ్చేసి నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్ కె ఖాజా వలిను శుక్రవారం సామజిక సేవా కార్యకర్తలు గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, జి ఎస్ అండ్ జి డి కె ఫౌండేషన్ చైర్మన్, ఐ సి డి ఎస్ కోఆర్డినేటర్ గంధం శ్యాముల్ గెర్షోమ్, కోఆర్డినేటర్ నవ కుమార్ సి ఐ ని మర్యాద పూర్వకంగా కలిసి కనిగిరి ఎస్ఐ త్యాగరాజు సమక్షంలో శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సమాజంలో ఉన్న సామాజిక రుగ్మతలను తొలగించడంలో మరి ముఖ్యంగా యువత ను తప్పుదోవ పట్టకుండా రక్షించుకొనుటకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని అన్నారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనలోనూ, బాల్య వివాహాలను నిరోధించడంలోనూ, అక్రమ రవాణా మాదకద్రవ్యాల రూపుమాపడంలో పోలీస్ శాఖకు సహకరిస్తున్న స్వచ్ఛంద సంస్థల సేవలను కొనియాడారు. పోలీస్ శాఖ వారు నిర్వహిస్తున్న సామాజిక సేవా కార్యక్రమాల్లో తమ వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తామని సామాజిక సేవా కార్యకర్తలు చెప్పడంతో సి.ఐ వారిని అభినందించారు.

## మాచర్ల చంద్రవంక వాగును పరిశీలించిన పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, సెప్టెంబర్ 6)

మాచర్ల నుండి జమ్మలమడక వెళ్ళే దారిలోని చంద్రవంక వాగును పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు శుక్రవారం పరిశీలించారు. చంద్రవంక వాగు ఎక్కడ ప్రారంభమై ఎక్కడ ముగుస్తుందో అధికారుల ద్వారా రూట్ మ్యాప్‌ను పరిశీలించారు. తక్షణమే చంద్రవంకవాగు లోని గుర్రపుడెక్క, చెత్తా చెదారాన్ని తొలగించి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. వరద ప్రవాహం వచ్చినప్పుడు ప్రజలకు ఇబ్బంది కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం పట్టణంలోని సచివాలయాన్ని సందర్శించి, సచివాలయం సిబ్బంది తో మాట్లాడారు. సహాయక చర్యల్లో అలసత్వం వద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తోపాటు రెవెన్యూ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బెస్ట్ టీచర్‌గా అవార్డు అందుకున్న సంగరాజు రంజిని



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్ 6)

టీచర్స్ డే (శ్రీ సర్వేపల్లి రాథాక్రృష్ణన్ జన్మదినం) సందర్భంగా కనిగిరిలోని మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ, మరియు మదర్ థెరీసా స్వచ్ఛంద సంస్థ ల ఆధ్వర్యంలో ప్రైవేటు టీచర్స్ లెక్చరర్ మరియు ప్రొఫెసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తరఫున స్థానిక డా. గురుబ్రహ్మం గారి యోగా కేంద్ర ఆడిటోరియం నందు జరిగిన ప్రైవేట్ టీచర్ లెక్చరర్‌ల సన్మానం లో ఆల్ఫా స్కూల్ తరఫున బెస్ట్ టీచర్ గా అవార్డు అందుకున్న సంగరాజు రంజిని.గార్లకు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మానవత అధ్యక్షులు శ్రీనివాసులు సెక్రటరీ పిచ్చిరెడ్డి అరుణోధర్ ఆల్ఫా స్కూల్ స్టాఫ్ గాలిభి రుఫియా అస్మా ఫాతిమా ప్రైవేట్ స్కూల్ కాలేజి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## వరద బాధితులకు సాయం



(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 6)

మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పొదిలి శాఖ విజయవాడ వరద బాధితులు సహాయార్థం విజయవాడ లోని శ్రీనగర్ కాలనీ సత్యనారాయణ పురంలో ఒక కుటుంబం సింగ్ నగర్‌లో వారి నివాసం పూర్తిగా మునిగి పోవటం వలన ఇక్కడ తాత్కాలికంగా నివాసం ఉంటున్న ఒక చిన్న నిరుపేద కుటుంబంకు పొదిలి మానవత స్వచ్ఛంద సేవ సంస్థ తరఫున ఒక 2కిట్స్ పంచారు.

# విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ



**(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, సెప్టెంబర్ 6)** మండలంలోని పెద ముప్పళ్ళ పాడు మండల పరిషత్ స్కూల్ విద్యార్థినీ, విద్యార్థులకు పోతిరెడ్డి సుధీర్ జయంతి సందర్భంగా వారి తల్లిదండ్రులు పోతిరెడ్డి మాలకొండ రెడ్డి,ఈశ్వరమ్మ, సుధీర్ సతీమణి పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు నోట్ బుక్స్,పలకలు, పెన్నులు, స్వీట్స్ పంపిణీ చేసినారు. స్కూల్ ప్రధానోపాధ్యాయుడు కుందురు



వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి సేవా దృక్పథం కలిగి ఉండటం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని తల్లిదండ్రులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు తదనంతరము వారిని సన్మానించారు.

# నియోజకవర్గ ప్రజలకు వినాయక చవితి పండగ శుభాకాంక్షలు

## వైసీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి దద్దాల



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్ 6)** కనిగిరి నియోజకవర్గ వైసీపీ ఇన్‌ఛార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ నియోజకవర్గ ప్రజలకు వినాయక చవితి పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. వినాయక చవితి పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. మీరు తలపెట్టిన ప్రతి కార్యం ఆ గణనాధుని ఆశీస్సులతో విజయం సిద్ధించాలని విఘ్నాలు కలగకుండా కాపాడాలని ఆ వినాయకుని ప్రార్థిస్తున్నట్లు ఆయన ఆశీస్సులు మీకు మీ కుటుంబ సభ్యులకు ఉండాలని కోరుకుంటూ వినాయక చవితి పండగ సంతోషంగా జరుపుకోవాలని కోరుకుంటున్నట్లు ఆయన ఓ ప్రకటనలో తెలిపారు.

# వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నాయకులు యారవ శ్రీనివాసులు



**(షణ్ముఖ వెలుగు, పామూరు, సెప్టెంబర్ 6)** పామూరు టిడిపి నాయకులు యారవ శ్రీనివాసులు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరూ మట్టి ప్రతిమలను పూజించాలని ప్రకృతిని రక్షించి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. మట్టి ప్రతిమలను పూజించి నవరాత్రి అనంతరం వాటిని చెరువులు కుంటలు నదుల్లో పూజ పత్రికలతో పాటు కలపడం వలన జలాలు శుద్ధి అవుతాయని ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేసిన పెద్ద పెద్ద విగ్రహాలను జలంలో కలిపితే నీటి కాలుష్యం ఏర్పడుతుందని అన్నారు మండలంలోని ప్రతి ఒక్క కుటుంబం వినాయక చవితి పండుగను ఆనందంగా ఆహ్లాదంగా జరుపుకోవాలని యారవ శ్రీనివాసులు ఆకాంక్షించారు.

# వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు



**(షణ్ముఖ వెలుగు, పామూరు, సెప్టెంబర్ 6)** పామూరు మండలం ప్రజలకు టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరూ మట్టి ప్రతిమలను పూజించాలని ప్రకృతిని రక్షించి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు మట్టి ప్రతిమలను పూజించి నవరాత్రి అనంతరం వాటిని చెరువులు కుంటలు నదుల్లో పూజ పత్రికలతో పాటు కలపడం వలన జలాలు శుద్ధి అవుతాయని ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో తయారు చేసిన పెద్ద పెద్ద విగ్రహాలను జలవనరులలో కలిపితే నీటి కాలుష్యం ఏర్పడుతుందని అన్నారు . మండలంలోని ప్రతి ఒక్క కుటుంబం వినాయక చవితి పండుగను ఆనందంగా ఆహ్లాదంగా జరుపుకోవాలని పువ్వాడి వెంకటేశ్వర్లు ఆకాంక్షించారు.

# పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి విగ్రహాలను వినియోగించాలి

**(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, సెప్టెంబర్ 6)** అభయాంజనేయ స్వామి ఆలయం ఆవరణలో పర్యావరణ పరిరక్షణకు గిద్దలూరు నియోజకవర్గం దేవాలయాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సీఐ సురేష్ వినాయకుడి మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. పట్టణంలోని అభయాంజనేయ స్వామి ఆలయం ఆవరణలో పర్యావరణ పరిరక్షణ కోసం గిద్దలూరు నియోజకవర్గం దేవాలయాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సీఐ సురేష్, వినాయకుడి మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గిద్దలూరు అర్బన్ సిఐ సురేష్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను పూజించడం అలవాటు చేసుకోవాలని కోరారు. మట్టి విగ్రహాల పంపిణీ చేపట్టిన నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో గిద్దలూరు నియోజకవర్గ దేవాలయాల సమన్వయ కమిటీ అధ్యక్షులు చేరెడ్డి ఎర్రారెడ్డి, ఎస్ ఎస్ ఎఫ్ జిల్లా సంయోజక్ సూరే వెంకట కృష్ణారావు, మాజీ ఎంపీటీసీ సోమయ్య, రామయ్య, పి.వి.సుబ్బారెడ్డి, సూరే నాగేశ్వరరావు, చందు, తదితరులు పాల్గొన్నారు.



# వినాయకుడి విగ్రహాన్ని తీసుకెళ్తున్న ట్రాక్టర్ను ఢీకొట్టిన టిప్పర్



**(షణ్ముఖ వెలుగు, ఉప్పలపాడు, సెప్టెంబర్ 6)** నెల్లూరు జిల్లా కావలి పట్టణంలోని పాతూరు కి చెందిన కొంతమంది వినాయకుని విగ్రహం తీసుకొని వెళుతుండగా వీరేపల్లి గ్రామానికి సమీపంలో టిప్పర్ ఢీకొనడం వల్ల నలుగురికి గాయాలయ్యాయి. వీరిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు క్షతగాత్రులను ఆసుపత్రికి అంబులెన్స్‌లో తరలించారు. ఉలవపాడు ఎస్ఐ కె అంకమ్మ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.





# గోశాలకు తరలించిన గోవులు



**(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, సెప్టెంబర్ 6)** కంటైనర్‌లో అక్రమంగా తరలిస్తూ గిద్దలూరు లో పట్టుబడిన గోవులు, కోడెలను శుక్రవారం గిద్దలూరు అర్బన్ సీఐ కె సురేష్ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా నందికొట్కూరు మండల బిజినవేముల గ్రామం శ్రీ కృష్ణ గోశాలకు తరలించినట్లు సిఐ సురేష్ తెలిపారు. గత 25రోజులుగా మార్కెట్ యార్డ్ లో గోవులకు హిందూ సంఘాల ఆధ్వర్యంలో గడ్డి, దానా, నీరు, వసతి ఏర్పాటు చేశారు. గిద్దలూరు కోర్టు ఆదేశాల మేరకు గోశాలకు తరలించినట్లు సిఐ తెలిపారు.

# వినాయక మండపాలకు అనుమతి తప్పనిసరి




**(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, సెప్టెంబర్ 6)** వినాయక చవితి పండుగ సందర్భంగా మండపాలకి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని మరిపూడి ఎస్ఐ టి రమేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే రానున్న పండుగను పురస్కరించుకొని ప్రజలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని, ఎటువంటి రాగద్వేషాలకి తావివ్వకుండా చూసుకోవాలని తెలిపారు.

# వినాయక చవితి పండగశుభాకాంక్షలు మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు



**(షణ్ముఖ వెలుగు, పామూరు, సెప్టెంబర్ 6)** కనిగిరి నియోజకవర్గ ప్రజలకు మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు వినాయక చవితి పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. వినాయక చవితి పండుగను కుటుంబ సభ్యులతో కలిసి భక్తిశ్రద్ధలతో సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.మీరు తలపెట్టిన ప్రతి కార్యం ఆ గణనాధుని ఆశీస్సులతో విజయం సిద్ధించాలని, ఆయన ఆశీస్సులు మీకు మీ కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా ఉండాలని గణనాధుణ్ని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు

# వినాయక చవితి పండగ శుభాకాంక్షలు

## ఎంపీటీసీ ఆకుపాటి



**(షణ్ముఖ వెలుగు, పామూరు, సెప్టెంబర్ 6)** పామూరు పట్టణ ప్రజలకు రెండవ ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్ వినాయక చవితి పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. వినాయక చవితి పండుగను కుటుంబ సభ్యులతో కలిసి భక్తిశ్రద్ధలతో సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. మీరు తలపెట్టిన ప్రతి కార్యం ఆ గణనాధుని ఆశీస్సులతో విజయం సిద్ధించాలని, ఆయన ఆశీస్సులు మీకు మీ కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా ఉండాలని గణనాధుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

# పొదిలి నూతన సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌ను కలసిన హ్యూమన్ రైట్స్, యాంటీ కరప్షన్ అసోసియేషన్ నాయకులు




**(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 6)** మానవ హక్కులు, అవినీతి నిరోధక సంఘం జాతీయ అధ్యక్షులు గుండారెడ్డి మల్లికార్జునరెడ్డి, సౌత్ ఇండియా కో ఆర్డినేటర్ దేవానంద నాయుడు ఆదేశాల మేరకు పొదిలి మండల నూతన సర్కిల్ ఇన్స్‌పెక్టర్ టి వెంకటేశ్వర్లు ను మార్కాపురం నియోజకవర్గం హ్యూమన్ రైట్స్, యాంటీ కరప్షన్ చైర్మన్ గొడిపేరు కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో పొదిలి మండలం సభ్యులు మంగళ నవీన్ కుమార్, మహిళా విభాగం సభ్యురాలు ఎర్రంపల్లి కిరణ్మయి, సముద్రాల మధుకుమార్, నేలపాటి బాలస్వామి మర్యాద పూర్వకంగా కలసి శాలువా పూలమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ టి. వెంకటేశ్వర్లుతో మాట్లాడుతూ పొదిలి పరిధిలో ప్రధానంగా ఉన్న ట్రాఫిక్ గురించి, మైనర్లు బైక్‌లపై అతివేగంగా ప్రయాణిస్తున్న విషయం ప్రస్తావించగా సీఐ టి వెంకటేశ్వర్లు ఆసక్తికరంగా సానుకూలంగా మాట్లాడుతూ, ట్రాఫిక్ సమస్య అయినా, ఇతర ఏ సమస్య అయినా ప్రధానంగా సమాజంలో ప్రతి వ్యక్తి బాధ్యతయుతంగా ఉండాలని, ఇతరులకు ఏదైనా అత్యవసర ఆపద వచ్చినప్పుడు, ప్రమాదాలు జరిగినప్పుడు ఒకరికొకరు సహాయం చేసుకుంటూ, ఆదుకోవాలని మన వల్ల మరొకరికి ఇబ్బంది కలిగకూడదనే భావన, ఇంగితజ్ఞానం కలిగి ఉంటే అందరూ బాగుంటారని, సమాజమంతా బాగుంటుందన్నారు. కానీ ప్రస్తుత సమాజంలో ప్రతి సమస్య పోలీసులు, వేరే సంబంధిత అధికారులే పరిష్కరించాలనే ధోరణిలో ఉండడం వల్ల అందరికీ ఇబ్బందులు ఏర్పడుతున్నాయని అన్నారు. ట్రాఫిక్ సమస్య అనేది ప్రతి చోట ఉంటుందని, దానికి ప్రజలే బాధ్యతాయుతంగా ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా ప్రతి వ్యక్తి, ప్రతి తల్లిదండ్రులు బాధ్యతాయుతంగా నడుచుకోవాలని హితవు పలికారు.